పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సింగరేణి ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధుల నియామకం

నలుగురు సంఘాల తరపున ఎనిమిది

మందికి అవకాశం..

ఈ నెల 19న హైదరాబాద్‌లో కీలక సమావేశం



సోమవారం 16 నవంబర్ 2026 పేజీలు : 8

బిర్సా ముండాను ప్రేరణగా తీసుకొని వికసిత్ భారత్ వైపు అడుగులు వేయాలి



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

11

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 15 ,(ప్రజాజ్యోతి)భారతీయులంతా బిర్సా ముండాను ప్రేరణగా తీసుకొని వికసిత్ భారత్ వైపు అడుగులు వేయాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు.ఆదివారం స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా భారత ప్రధాని నిర్వహించిన, 'జన్ జాతీయ గౌరవ దివస్' వేడుకల్లో జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారులు కలెక్టరేట్ నుంచి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ, భగవాన్ బిర్సా ముండా జయంతిని జన్ జాతీయ గౌరవ దివస్‌గా నిర్వహించి ఆదివాసుల ఆత్మగౌరవాన్ని పెంపొందించామని అన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతం పెంచాలి



9

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15,(ప్రజా జ్యోతి) జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షాఅధికారులను ఆదేశిం చారు. ఆదివారం సాయంత్రం క్యాంపు కార్యాలయం నుంచి ప్ర ధానోపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులతో గూగుల్ మీట్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశం

బిర్సా ముండా పోరాట స్ఫూర్తి, ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం

మున్సిపల్ చైర్‌పర్సన్ బం డారి అనూష సతీష్



2

బిర్సా ముండా పోరాట స్ఫూర్తి, ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం

మున్సిపల్ చైర్‌పర్సన్ బం డారి అనూష సతీష్



ఆదిలాబాద్ టౌన్, నవంబర్ 15, (ప్రజా జ్యోతి) బిర్సాముండా పోరాట స్పూ ర్తి ఆశయాలు ప్రతీ ఒక్కరికి ఆదర్శం అని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ అనూష సతీష్ అన్నారు. బిర్సా ముండా జయంతి సందర్భంగా నిర్వహించినకార్య క్రమంలో అదిలాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ పాల్గొని బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో గిరిజనుల హక్కుల కో సం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప యోధుడు, ప్ర జా నాయకుడు బిర్సా ముండా అని కొనియాడారు. గిరి జన సమాజ అభ్యున్నతి కో సం, వారి హక్కులు, ఆత్మ గౌరవం, సంస్కృతి, సంప్ర దాయాల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం చిర స్మరణీయమని పేర్కొన్నారు. చిన్న వయసులోనే స మాజంలో మార్పు కోసం ఉ ద్యమించిన బిర్సా ముండా ధైర్యసాహసాలు, నాయక త్వ లక్షణాలు, పోరాట పటిమనేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమా జంలోని ప్రతి ఒక్కరూ ఐక్య తతో ముందుకు సాగాలని, గిరిజనుల అభివృద్ధి, విద్య, సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని పిలు పునిచ్చారు.మహనీయుల జీవిత చరిత్రలను, వారు సమాజానికి చేసిన సేవలను భావితరాలకు తెలియజేయ డం మనందరి బాధ్యత అని, బిర్సా ముండా చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాల ని ఆమె అన్నారు.ఈ కార్య క్రమంలో అదిలాబాద్ ఎమ్మె ల్యే పాయల్ శంకర్, అడిష నల్ కలెక్టర్ (రెవెన్యూ) ఆర్ ఎస్ చిత్ర , జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, కార్యనిర్వాహక సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడలో ఘనంగా భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలు



ఇచ్చోడ, నవంబర్ 15, (ప్రజా జ్యోతి) ఆదివాసీ స్వాతంత్ర్య సమ రయోధుడు, విప్లవ వీరు డు, గిరిజన హక్కుల పోరా ట యోధుడు భగవాన్ బి ర్సా ముండా జయంతి వేడు కలను ఇచ్చోడ మండల కేం ద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బ్రి టిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, ఆదివాసీల హక్కు లు, జల్--జంగల్--జమీన్ పరిరక్షణ కోసం తన జీవితా న్ని అంకితం చేసిన మహనీ యుడు బిర్సాముండా సేవలను ఈ సందర్భంగా స్మరిం చుకున్నారు.ఆదివాసీ సమాజం తమ సంస్కృతి, సంప్ర దాయాలు, భాష, అస్తిత్వా న్ని కాపాడుకుంటూ ఐక్యంగా ముందుకు సాగాలని పి లుపునిచ్చారు. బిర్సా ముం డా ఆశయాలు, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆద ర్శంగా నిలవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎంసి ఛైర్మెన్ కొమరం కోటేశ్వర్, రాయిగూడ సొసైటీ పంద్రం అమ్రుత్ రావు, మేడిగూడ పటేల్ సర్పంచ్ మడావి బీంరావు, మల్యాల సర్పంచ్ మెస్రం దేవ్ రావు, దుబార్ పేట్ సర్పంచ్ కాళ్లే విఠల్, ఎస్సి ఎస్టీ అట్రాసిటీ సభ్యులు సంగేపు రమేష్, ఆత్రం గంగారాం,చాహ్కటి పవన్, సిడాం గంగారం పటేల్, కు డ్మెత జంగు, మెస్రం నగో రావు, ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధు లు, యువకులు, గ్రామ పెద్దలు, ఆదివాసీ ప్రజలు పాల్గొని భగవాన్ బిర్సా ముండాకు ఘనంగా నివాళులర్పించారు.

ఆదివాసీ జాగృతి ఆధ్వర్యం లోఘణంగా బిర్సాముండా జయంతి



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15,(ప్రజా జ్యోతి)ఆదివాసి వీరుడు భగవాన్ బిర్సా ముండా జయంతిని హీరాసుఖా ఆదివాసి జాగృతి ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మె ల్యే పాయల్ శంకర్, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ చిత్రు, మున్సిపల్ చై ర్పర్సన్ అనూష పాల్గొని బి ర్సాముండా విగ్రహానికి పూ లమాలలు వేసి ఘణంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే, ఎస్పీ ఆదివాసి డోలు వాయిద్యాలపై ఉత్సాహంగా నృత్యం చేశారు.కేవలం 25 సంవత్సరాల వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలా డించిన గొప్ప ఆదివాసి యోధుడు బిర్సా ముండా అని ఎమ్మెల్యే పాయల్ శంక ర్ కొనియాడారు. భౌతికంగా ఆయన మన ముందు లేకపోయినా, ఆయన ఆలోచనలు, ఆశయాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. జంగల్, జమీన్ హ క్కుల కోసం ఆదివాసులు పడుతున్న బాధలను, వారి హక్కుల సాధన కోసం చేసిన పోరాటాలను గుర్తుచేశారు. మహానుభావుల జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

జిల్లావ్యాప్తంగా నాకాబంది

నేరాల నియంత్రణకు వాహ న తనిఖీలు

మహారాష్ట్ర సరిహద్దులు, పట్టణాల్లో ప్రత్యేక నిఘా

డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై చర్య లు

అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రల తనిఖీలు

20 పోలీస్ స్టేషన్లో పరిధిలో నాకాబంది

ప్రత్యేకంగా 25 చెక్‌పోస్టుల ఏర్పాటు



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15,(ప్రజా జ్యోతి) జిల్లాలో చట్ట వ్యతిరేక కార్య కలాపాలు, అక్రమరవాణాలను అరికట్టేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం జిల్లావ్యా ప్తంగా సాయంత్రం 7 నుండి 9 గంటల వరకు నాకాబంది నిర్వ హించారు.మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు, ప్రధాన రహదారులు, పట్టణాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తని ఖీ చేశారు. డ్రంక్ అండ్ డ్రై వ్ చేస్తూ, నంబర్ ప్లేట్ లే కుండా, సరైన పత్రాలు లే కుండా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకున్నారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ స్వయంగా ఆదిలాబాద్ పట్టణంలోని సీసీఐ క్రాస్ రోడ్ వద్ద, రిమ్స్ వద్ద గల చెక్ పోస్టుల ను పరిశీలించారు. నేరాల నియంత్రణకు ప్రతి ఒక్క సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, అనుమానాస్పద వాహనా ల పై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు



బోథ్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో బిర్సా ముండా జయంతి వేడుకలను గిరిజన నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం న్యాయవాది పంద్రం శంకర్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, ఆదివాసి హక్కులైన జల్ జంగల్ జమీన్ కోసం బ్రిటిష్ వారిపై పోరాటం చేసిన వీరుడు అని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని, గిరిజనుల అభివృద్ధికి కృషిచేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్మేడి ఆడేం భీంరావ్ రాజ్ గోండ్ ఉద్యోగుల సంఘం నాయకులు తొడసం భూమన్న మాడవి లాలురామ్ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల బాలికల ప్రధానోపాధ్యాయులు ఆత్రం శంకర్ కరత్వాడ సర్పంచ్ దుర్వ విశ్వేశ్వర్ రావు అందుర్ సర్పంచ్ పెందోర్ పృథ్వీ రాజ్ పిప్పల్దారి సర్పంచ్ మెస్రం కృష్ణ నాయకపు సంఘం నాయకులు రామేల్లి భోజన్న కుర్మే రాజన్న కనక అమృత్ రావు మహిళా సంఘం నాయకురాలు ఆత్రం సుశీల నైతం వనిత పట్నాపూర్ పటేల్ తొడసం నిలకంట్ తొడసం గోపాల్ మంగరపు మహేష్ చింతగూడ పటేల్ గోడం రమేష్ వివిధ గ్రామాల పటేల్ లు,ప్రజలు పాల్గొన్నారు

ఆదిలాబాద్ లో చెత్త తరలించేందుకు ఆధునిక వాహనాలు

మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15,(ప్రజా జ్యోతి) అదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య సేవల ను మరింత మెరుగుపరచ దం, పట్టణంలో పరిశుభ్రత ను పెంపొందించడమే ల క్ష్యంగా నూతనంగా సమ కూర్చిన ఆరు వాహనాలను ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, పట్టణంలో పారిశుధ్య నిర్వాహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ఆధునిక వాహనాలను అందుబాటులోకి తీసు కువస్తున్నామని, ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు కూడా మున్సి పాలిటీకి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా చై ర్‌పర్సన్ మాట్లాడుతూ అదిలాబాద్ పట్టణంలోని 49 వార్డుల్లో పారి శుద్ధ్య నిర్వహణ, చెత్త సేకరణ పూర్తి బా ధ్యత సానిటేషన్ వర్కర్లు, డ్రైవర్లు, జవాన్లపై ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి కాలనీలో చెత్తను ఎప్పటిక ప్పుడు సేకరించి, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చూడాలని ఆదేశించారు. ఈ పనులపై నిరంతర పర్యవేక్షణ బాధ్యత ను సానిటేషన్ ఎస్ ఐ, పర్యవేక్షించాలని సూ చించారు. పట్టణంలో పారి శుద్ధ్య నిర్వహణ కోసం 49 వార్డులకు సంబంధించి 46 చిన్న చెత్త సేకరణ వాహనాలు, 21 ట్రాక్టర్లు, 3 జేసీబీలు, ఒక ల్యాడర్ తదితర వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇన్ని వాహనాలు ఉన్నప్పటికీ అప్పుడప్పుడు కొన్ని వాహనాలు మరమ్మతులకు గుర వుతున్నాయని, అలాంటి స మయంలో పక్క వార్డుల వా హనాలను వినియోగించుకో వాలని సూచించారు. అవస రమైతే అందుబాటులో ఉన్న ఇతర వాహనాల ద్వారా సంబంధిత కాలనీలోని చెత్తను పూర్తిగా తొలగించాలని డ్రైవర్లు, జవాన్లకు స్పష్టం చేశారు.ఇకపై ప్రతి వార్డులో సానిటేషన్ ఎస్ఐ , ఇన్‌చార్జీ లు





క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య పనులను నిరంతరం పరిశీలించాలని ఆదేశించారు. తాను కూడా వివిధ కాలనీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని తెలిపా రు. విధుల్లో నిర్లక్ష్యం వహిం చే సిబ్బందిపై సస్పెన్షన్ తో పాటు, విధుల నుంచి తొల గించే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా కొంతమంది డ్రైవ ర్లు ఒకటి లేదా రెండు ట్రిప్పు లు మాత్రమే చెత్త సేకరించి 11 12 గంటలకే వాహనా న్ని పార్కింగ్ చేసి వెళ్తున్నార ని, కాలనీలో చెత్త ఉన్నా కూడా తొందరగా డంపింగ్ యార్డుకు వెళ్లి వాహనాలను పార్కింగ్ చేసి విధులు ముగి స్తున్నారనే విషయాన్ని ప్రస్తా విస్తూ, ఇకపై అలాంటి విధా నాలకు స్వస్తి పలకాలని సూచించారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తప్పని సరిగా విధుల్లో ఉండాలని, ప్రతి కాలనీలో అవసరాన్ని బట్టి రెండు, మూడు లేదా నాలుగు ట్రిప్పులు వేసి చెత్త ను పూర్తిస్థాయిలో సేకరిం చాలని ఆదేశించారు.ఒక కాలనీలో చెత్త సేకరణ పూ ర్తయ్యే వరకు సంబంధిత డ్రైవర్, సానిటేషన్ జవాన్ పూర్తి బాధ్యత వహించాల ని స్పష్టం చేశారు. వాహనా ల్లో ఏవైనా మరమ్మతులు లే దా సాంకేతిక సమస్యలు ఉంటే ఇంజనీరింగ్ విభాగం అధికారులు వెంటనే స్పందించి వాటిని సరిచేయాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో మరికొన్ని కొత్త వాహనా లు కూడా అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.అదిలాబాద్ మున్సిపాలిటీ లో ఇతర మున్సిపాలిటీల తో పోలిస్తే ఎక్కువ సంఖ్య లో వాహనాలు అందుబా టులో ఉన్నప్పటికీ, పారిశు ద్ధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని చైర్‌పర్సన్ స్పష్టం చేశారు. ప్రజలకు పరిశుభ్రమైన వా తావరణం కల్పించడమే ల క్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్య తాయుతంగా విధులు నిర్వ ర్తించాలని సూచించారు. ప్రజలు కూడా మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి స హకరించాలని ఎక్కడ పడి తే అక్కడ ఉదయం లేచి చెత్త వేయకూడదని , చెత్త వాహనం వచ్చేవరకు కొద్దిగా వెయిట్ చేయాలని అదేవిధంగా సభ్యులు కానీ అందరూ చెత్త వాహనాలను, డ్రై వర్లను కొద్దిగా పర్యవేక్షి స్తూ ఉండాలని చైర్‌పర్సన్ తెలి పారు.ఈ కార్యక్రమంలో సా నిటేషన్ ఎస్ఐ శంకర్ , నా రాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రోహిత్, బిఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎన గంటి ప్రకాష్, పర్వేజ్, మహి బూబ్, బబ్లు ,సానిటేషన్ ఇన్‌చార్జీలు కాంగ్రెస్, బీజే పీ, బీఆర్ఎస్, ఎంఐఎం పా ర్టీలకు చెందిన కౌన్సిలర్లు, ఈ ఈ అరుణ్ కుమార్, ము న్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్, మున్సిపల్ అధికారు, డి ఈఈ సందీప్, డ్రైవర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే రద్దు చేయాలి

లేదంటే రోస్టర్ పాయింట్ల విధానాన్ని అమలు చేయాలి

69 గ్రామాల అధ్యక్షుల డిమాండ్

గ్రేడ్-3 ఉద్యోగాలు, విద్యాసంస్థల సీట్ల భర్తీలో తీవ్ర నష్టం

లుంబినీ దీక్షాభూమిలో అంబేద్కర్ సెంటర్ కమిటీ సమావేశం



ఆసిఫాబాద్ నవంబర్ 15 ప్రజా జ్యోతి ఎస్సీ వర్గీకరణను వెంటనే రద్దు చేయాలని, లేనిపక్షంలో గతంలో అమలులో ఉన్న రోస్టర్ పాయింట్ల విధానాన్ని కొనసాగించాలని అంబేద్కర్ సెంటర్ కమిటీ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్‌లోని 69 గ్రామాల అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్‌లోని లుంబినీ దీక్షాభూమిలో నిర్వహించిన సమావేశంలో ఎస్సీ వర్గీకరణ వల్ల ఎదురవుతున్న సమస్యలు, ఉద్యోగ నియామకాలు, విద్యావకాశాలపై చర్చించారు.

ఉద్యోగ, విద్యారంగాల్లో నష్టం

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలుతో గ్రేడ్-3 ఉద్యోగాల నియామకాల్లో తమ వర్గానికి తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యాసంస్థల్లో ప్రవేశాల సమయంలో సీట్ల భర్తీలోనూ ఆశించిన అవకాశాలు దక్కలేదని పేర్కొన్నారు. వర్గీకరణ కారణంగా ఉద్యోగ, విద్యారంగాల్లో సమాన అవకాశాలకు విఘాతం కలుగుతోందని అభిప్రాయపడ్డారు.

రోస్టర్ విధానాన్ని కొనసాగించాలి

ప్రభుత్వం ఈ అంశంపై వెంటనే స్పందించి ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలని కోరారు. వర్గీకరణ రద్దు చేయని పక్షంలో గతంలో అమలులో ఉన్న రోస్టర్ పాయింట్ల విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 69 గ్రామాల అధ్యక్షుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తమ డిమాండ్లపై ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని సమావేశం ద్వారా కోరారు.

30 పోలీస్ యాక్ట్ నిబంధనలు ఉల్లంఘించిన 20 మందిపై కేసు నమోదు

శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా దిష్టిబొమ్మ దహనం

ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

అనుమతులు లేకుండా ధర్నాలు, ర్యాలీలు నిర్వహిస్తే చర్యలు

వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15,(ప్రజా జ్యోతి) 30 పోలీస్ యాక్ట్ నిబంధన లను ఉల్లంఘిస్తూ నిబంధన లకు విరుద్ధంగా దిష్టిబొమ్మ దహనం చేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన 20 మందిపై ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ ఇన్స్పె క్టర్ బి. సునీల్ కుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం అనుమతులు లేకుండా దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించి శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై చట్ట పరమైన చర్యల్లో భాగంగా 30 పోలీస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు కేసు నమోదైన వారిలో బిజెపి నాయకులు పతంగి బ్రహ్మానంద్, సందీప్ తాక్రే (బేల),శైలేంద్ర వాగ్మారే,దత్త నికం, (బేల),ఆవ్టే మాధవ రావు, (ఇచ్చోడ)పాండు, (ఇచ్చోడ), సత్యప్రకాశ్, (ఇచ్చోడ), శుభాష్ పటేల్, (జామిడి)గేడం శివ, రాంనగర్, ఆదిలా బాద్,రమేష్ సోనార్, (ఇచ్చోడ,)తులసి రామ్, (చించోలి ఇచ్చోడ) వీరితో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

30 పోలీస్ యాక్ట్ నిబంధనలను ఉల్లంఘిస్తూ శాంతిభ ద్రతలకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించే వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్ హె చ్చరించారు.జిల్లా వ్యాప్తంగా డీఎస్పీ స్థాయి అధికారి అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు నిర్వ హించడానికి అనుమతి లేదని, ప్రజలు పోలీసుల సూచ నలు, నిబంధనలు పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని తెలిపారు.

అడవులు,వన్య ప్రాణుల సంరక్షణలో విశిష్ట సేవలకు అంతర్జాతీయ సంస్థ నుండి అరుదైన గుర్తింపు

ఏం.గౌతంరెడ్డి మెమోరియల్ అవార్డ్ 5000 వేల రూపాలు నగదు ప్రోత్సాహకం తో పాటు ప్రశంస పత్రాలు అందుకున్న

చీలపల్లి బేస్ క్యాంప్ కు చెందిన వాచర్లు ఎండి జాకీర్, ప్రకాష్,పాండు రంగ్, శ్యామ్ రావు, రవీందర్ లుఃఐఐ

వీరితోపాటు బేస్ క్యాంప్ వాచర్లు అందుకున్న అవార్డుల విజయానికి నిరంతర పర్యవేక్షణ, సూచన,ప్రోత్సాహకం అటవీ సైనికులుగా తీర్చిదిద్దడంలో:

కీలక పాత్ర పోషించిన మాకిడి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు ను అభినందించిన:

డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ బాలమణి,డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ అప్పయ్య,సిర్పూర్ (టి) ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్:





నవంబర్15,సిర్పూర్-టి నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) రేంజ్ పరిధి లోని మాకిడి సెక్షన్‌కు చెందిన చీలపల్లి బేస్ క్యాంప్ వాచర్ లకు అరుదైన గౌరవం దక్కింది.అడవులు, వన్యప్రాణులు, జీవవైవిధ్య పరిరక్షణలో అంకితభావంతో అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా (డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్) వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ సంస్థ ఆధ్వర్యం లో శనివారం హైదరాబాద్ లో నిర్వ హించిన కార్యక్రమంలో భాగంగా చిలపల్లి బేస్ క్యాంపుకు చెందిన ఎండి.జాకీర్, డి.ప్రకాష్, పి.పాండు రంగ్,పి. శ్యామ్ రావు,రవీందర్ అనే 5 గురు వాచర్లకు ఎం గౌతమ్ రెడ్డి మెమోరియల్ అవార్డు 5వేల రూపాయల నగదు ప్రోత్సాహంతో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. వీరితో పాటు బేస్ క్యాంప్ వాచర్ లు అందుకున్న అవార్డుల విజయానికి నిరంతరం పర్యవేక్షణ సూచన ప్రోత్సాహకం అటవీ సైనికులు తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన మాకిడి సెక్షన్ ఆఫీసర్ వి. మోహన్ రావును జిల్లా అటవీ అధికారి బాలమణి,డివిజనల్ అటవీ అధికారి అప్పయ్య,సిర్పూర్(టి) ఫారెస్ట్ అరేంజ్ అధికారి శ్రీనివాస్ అభినందించారు. ప్రపంచవ్యాప్తం గా అడవులు,వన్య ప్రాణులు, జీవవైవిధ్యం, సహజ వనరుల సంరక్షణ కోసం కృషి చేస్తున్న వీరికి అంతర్జాతీయ సంస్థ ద్వారా ఈ గుర్తింపు లభించడం విశేషం.ఈ సందర్భంగా సిర్పూర్ (టి) ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ..అటవీ, వన్యప్రాణుల సంరక్షణ లో క్షేత్రస్థాయిలో పనిచేస్తూ విశేష సేవలు అందించిన చీలపల్లి బేస్ క్యాంప్ వాచర్లు ఈ అవార్డును అందు కోవడం ఎంతో అభినందనీయమని తెలిపారు.అంకితభావంతో విధులు నిర్వహించే అటవీ సిబ్బందికి భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ సేవా పురస్కారాలు లభిస్తాయని ఆకాంక్షించారు.అటవీ వన్యప్రాణుల పరిరక్షణలో వారి కృషి, నిబద్ధత ఇతర సిబ్బందికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించా రు.ఈ విజయానికి తెరవెనుక మార్గదర్శకత్వం నిరంతర పర్యవేక్ష ణ, ప్రోత్సాహం కూడా కీలక పాత్ర పోషించాయని అన్నారు.చీలపల్లి బేస్ క్యాంప్ వాచర్లకు నిరంతరం సూచనలు చేస్తూ, వారి పనితీరును పర్యవేక్షిస్తూ వారిని అటవీ సంరక్షణ లో అంకితభావం కలిగిన అటవీ సైనికులుగా తీర్చి దిద్దడంలో ముందుండి నడిపించిన మాకిడి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వి.మోహన్ రావు కృషి ఎంతో కీలకమని అన్నారు. ఈ బృందం సాధించిన విజయంపై కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అటవీ అధికారి బాలామణి, కాగజ్‌నగర్ ఫారెస్ట్ డివిజనల్ అధికారి అప్పయ్య ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్, వి.మోహన్ రావుతో పాటు ను అవార్డు, నగదు పురస్కారం, ప్రశంస పత్రాలు అందుకున్న 5 గురు బేస్ క్యాంప్ వాచర్లను అభినందించారు. అడవుల రక్షణలో క్షేత్రస్థాయి సిబ్బందే అసలైన అటవీ సైనికులు. వారి కృషికి తగిన గుర్తింపు లభించినప్పుడు ఆ విజయం ఒక్క బృందానికే పరిమితం కాదు; మొత్తం అటవీ శాఖకు గర్వకారణంగా నిలుస్తుందని అన్నారు. చీలపల్లి బేస్ క్యాంప్ సాధించిన ఈ ఘనత అటవీ సంరక్షణలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. అని ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాస్ తెలిపారు.

సింగరేణి ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం

మందమర్రి సీఈఆర్ క్లబ్‌లో ఈనెల 17న నిర్వహణ

పాతవారితో పాటు కొత్తవారు కూడా హాజరుకావాలి



మందమర్రి టౌన్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి): సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ మంగళవారం ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి తెలిపారు. మందవ ుర్రిలోని సీఈఆర్ క్లబ్‌లో ఉదయం 10 గంటల నుంచి సాయం త్రం 6 గంటల వరకు ఈ వైద్య శిబిరం కొనసాగనుంది. హైదరాబాద్‌కు చెందిన మాతా రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించనున్నారు. గతంలో ఈ శిబిరానికి హాజరై వైద్య సేవలు పొందిన వారితో పాటు, ప్రస్తుతం కొత్తగా ఆయుర్వేద వైద్యం పొందాలనుకునే వారు కూడా ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని అధికారులు సూచించారు.సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలకు ఆయుర్వేద వైద్య సేవల ను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారందరూ నిర్ణీత సమ యానికి సీఈఆర్ క్లబ్‌కు చేరుకుని వైద్య శిబిరంలో పాల్గొనాలని మందమర్రి ఏరియా కమ్యూనికేషన్ సెల్ విజ్ఞప్తి చేశారు.

బ్రిటిష్ పాలకులను ఎదిరించిన వీరుడు బిర్సా ముండా

ఆయన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం: డాక్టర్ అశోక్ మహుల్కర్



ఆసిఫాబాద్ , నవంబర్ 15 ప్రజా జ్యోతి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి గిరిజన హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా అని ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం సందీప్ అన్నారు. ఆదివారం వాంకిడిలో బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.నాగ్‌పూర్ నుంచి హాజరైన బౌద్ధ మత గురువు భరద్వాజ్ భంతే ఆధ్వర్యంలో బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చిన్న వయసులోనే బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించిన బిర్సా ముండా, గిరిజన సమాజంలో చైతన్యం తీసుకొచ్చారని పేర్కొన్నారు. బిర్సాయిత్ మతాన్ని స్థాపించి గిరిజనుల్లో ఐక్యత, ఆత్మగౌరవ భావాలను పెంపొందిం చారని తెలిపారు. ఆయన పోరాటం బ్రిటిష్ పాలకులకు సవాలుగా మారిందన్నారు. బిర్సా ముండా ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా ఇన్‌చార్జి విజయ్ ఉప్పే, అంబేద్కర్ సంఘం సెంటర్ కమిటీ ఉపాధ్యక్షుడు కొబ్రగడే విలాస్, భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, బౌద్ధ సమాజ్ అధ్యక్షుడు దుర్గం శ్యామ్‌రావు, రాజేశ్వర్, జాడే రమేష్ దొంగ్రే, ప్రకాష్ ఉప్పే, రాకేష్ దుర్గే, జాడే మారుతి, భీంరావు, సమతా సైనిక్ దళ్ మార్షల్స్ దుర్గం మనోజ్, సంతోష్, బుద్ధాజీ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

బీర్సా ముండా పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

గిరిజనుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

మంచిర్యాల, 15, నవంబర్ 1(ప్రజాజ్యోతి): గిరిజనుల ఆత్మగౌరవం, హక్కులు, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం పోరాడిన భగవాన్ బీర్సా ముండా జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పిలుపునిచ్చారు.భగవాన్ బీర్సా ముండా 151వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం బీజేపీ మంచిర్యాల జిల్లా ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ హాజరై బీర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం బీర్సా ముండా చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన సేవలు, చేసిన త్యాగాలు భావితరాలకు



స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలు, పోరాట పటిమను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆడే ప్రేమ్ సింగ్, ఎనగందుల కృష్ణమూర్తి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, బియ్యాల సతీష్ రావు, వైద్య శ్రీధర్, కర్రె లచ్చన్న, కమలాకర్ రావు, నాంపల్లి శ్రీనివాస్, రాకేష్ రెన్వ, గాజుల ప్రభాకర్, కొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలేది.. అభివృద్ధి ఏదీ?

మంత్రి వివేక్‌పై బీఆర్ఎస్ నాయకుడు మద్ది శంకర్ విమర్శలు.

మందమర్రి,నవంబర్ 15 (ప్రజాజ్యోతి):చెన్నూరు నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని, అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో సాగడం లేదని బీఆర్ఎస్ నాయకుడు మద్ది శంకర్ విమర్శించారు. ఆదివారం మందమర్రి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తీరుపై పలు ఆరోపణలు చేశారు.ఎన్నికల సమయంలో ప్రకటించిన 45 వేల ఉద్యోగాలు, మందమర్రిలో 100 పడకల ఆసుపత్రి, అగ్రికల్చర్, మైనింగ్ యూనివర్సిటీలు, సిరామిక్ పరిశ్రమ ఏర్పాటు హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు. చెన్నూరు పట్టణంలో కనీసం శ్మశానవాటిక పనులు కూడా పూర్తికాలేదని విమర్శించారు. నియోజకవర్గంలో ఇసుక, బొగ్గు అక్రమ వ్యాపారాలు సాగుతున్నాయని, జైపూర్ పవర్ ప్లాంట్‌లో ఉద్యోగాల వ్యవహారంలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు.మూడు తరాలుగా దళిత రిజర్వుడ్ నియోజకవర్గం నుంచి రాజకీయంగా లబ్ధి పొందుతున్న గడ్డం కుటుంబం దళితుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. తనకు ఎదురైన సింగరేణి క్వార్టర్ ఖాళీ చేయింపు వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ, సుదీర్ఘకాలం కుటుంబానికి సేవ చేసిన తన పట్ల



అధికారాన్ని ఉపయోగించి కఠినంగా వ్యవహరించారని ఆరోపించారు. హైకోర్టు ఆదేశాలున్నప్పటికీ కొందరి విషయంలో అధికారులు ఒకలా, తన విషయంలో మరోలా వ్యవహరించారని విమర్శించారు. పార్టీ కోసం కష్టపడిన సీనియర్ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను ప్రస్తుత నాయకత్వం పట్టించుకోవడం లేదని శంకర్ ఆరోపించారు. అనారోగ్యంతో ఉన్న నాయకులకు సైతం తగిన గుర్తింపు, సహకారం అందడం లేదన్నారు. తనపై వచ్చిన ఆరోపణలను తప్పని నిరూపించాలని, తాను చేసిన ఆరోపణల్లో ఏ ఒక్కటి తప్పని నిరూపించినా సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. మాజీ కేంద్రమంత్రి వెంకటస్వామి పేరుతో నియోజకవర్గంలో ఆసుపత్రి లేదా కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కనకం రవీందర్, దాసరి రాజనర్సు, బండ రవి, ముల్కల రమేష్, మొగురం శ్రీనివాస్, శనిగారపు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లిలో 661 మందికి చేయూత పెన్షన్ పత్రాల పంపిణీ

దండేపల్లి, నవంబర్ 15(ప్రజాజ్యోతి):మండలంలోని భారతి తీర్థ గార్డెన్స్‌లో 661 మంది చేయూత పెన్షన్ లబ్ధిదారులకు నూతన పెన్షన్ మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు ఆదేశాల మేరకు.. మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు, మండల ఎంపీడీవో ప్రసాద్,అధికారులతో కలిసి లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు,మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాం గులు, గీత, చేనేత



కార్మికులు తదితరులకు ఈ పెన్షన్లు ఆర్థిక భరోసా కల్పిస్తాయని సురేఖ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ బిల్లకూరి శంకరయ్య,మంచిర్యాల జిల్లా అర్జీపీఆరెస్ అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తు, నాయకులు, సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో బిర్సా ముండా 151వ జయంతి వేడుకలు



జన్నారం,నవంబర్15(ప్రజాజ్యోతి) జన్నారం మండల కేంద్రం లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఆదివారం భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శివరాజం మాట్లాడుతూ గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, వారి సంస్కృతిని చాటడం ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. బిర్సా ముండా బ్రిటిష్ వారిపై, జమీందారీ వ్యవస్థపై 'ఉల్గులాన్' పోరాటం నడిపారని అన్నారు. గిరిజన సంప్రదాయాలు, కళలు, భాషలను కాపాడాలని, గిరిజనుల విద్య, అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం గిరిజన పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సంరక్షకులు రాజేశం, ఉపాధ్యాయులు పి. బీర్న, ఏ. కిషన్ రావు, సంధ్యారాణి, గిరిజన పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పదిమంది మైనర్లపై కేసు నమోదు ఎస్సై రాహుల్ గైక్వాడ్ వెల్లడి



ఖానాపూర్ నవంబర్ 15(ప్రజా జ్యోతి) ఖానాపూర్ పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మైనర్లు వాహనాలు నడిపే వాటి తనిఖీల్లో పదిమంది పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు ఆదివారం పట్టణంలోని వివిధ కుడళ్ళలో వాహనాలు నడిపే వారిని తనిఖీ చేయగా లైసెన్స్ లేకపోవడంతో పాటు మైనర్ వ్యక్తులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ చేసి కేసు నమోదు చేశామన్నారు అయితే మైనర్లకు వాహనాలు ఇచ్చిన పేరెంట్స్ పై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని తరచూ ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో ఖానాపూర్ లోని ఇరుకైన రోడ్లలో అతివేగంతో అపగాహన లేకుండా వాహనాలను నడపడాన్ని నివారించడానికి స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు ఎస్సై తెలిపారు పరిస్థితులను అర్థం చేసుకొని మైనర్ వాళ్లు రకు వాహనాలు ఇవ్వడం నివారించాలని ఎస్సై గైక్వాడ్ కోరారు

కుటుంబ ఐక్యతతోనే సమగ్ర అభివృద్ధి..

అంకాపూర్ లో మర్సుకోల పరివారం ఆత్మీయ సమ్మేళనంలో పెద్దల పిలుపు

విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుతారు..జిల్లా కేంద్రంలో భారీ సభ నిర్వహణకు కార్యాచరణ..

ఆదిలాబాద్ టౌన్, నవంబర్ 15 (ప్రజా జ్యోతి)ఐతమ కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యావంతులై, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని మర్సుకోల పరివారం పెద్దలు ఆకాంక్షించారు. ఆదివారం ఆదిలాబాద్ రూరల్ మండలం అంకోలి (అంకాపూర్) గ్రామంలో సమస్త మర్సుకోల పరివార్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పరివార్ ఐదు దేవుళ్లకు సంబంధించిన పెర్సాపేన్ కటోడాలు, పటేళ్ల అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.తొలుత ఐదు దేవుళ్లకు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి, స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు:

రాంజీ గోండ్ స్మృతి: స్వాతంత్ర్య సమరయోధుడు మర్సుకోల రాంజీ గోండ్ చరిత్రను భావితరాలకు తెలియజేయడంతో పాటు, జిల్లా కేంద్రంలో ప్రతి ఏటా ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని తీర్మానించారు.

నవనిర్మాణాలకు నామకరణం: ఆదిలాబాద్ జిల్లాలో నూతనంగా ఏర్పాటయ్యే ఏరోడ్రోమ్ (విమానాశ్రయం)కు మర్సుకోల రాంజీ గోండ్ పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

భారీ బహిరంగ సభ: జిల్లా కేంద్రంలో మర్సుకోల పరివార్ ఆధ్వర్యంలో త్వరలోనే భారీ ఎత్తున ఆత్మీయ సమ్మేళనం (పెద్ద



మీటింగ్) నిర్వహించాలని నిర్ణయించారు.

సభ నిర్వహణకు విరాళాల వెల్లువ:

జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మహాసభ కోసం ఐదు దేవుళ్ల శాఖల తరఫున కటోడాలు, పటేళ్లు, సభ్యులు భారీగా ఆర్థిక సహాయం ప్రకటించారు:

ఇచ్చోడ శాఖ లో పెద్ద మీటింగ్ నిర్వహణకు తాము ముందుండి పనిచేస్తామని, అవసరమైన నిధులను సమకూరుస్తామని హామీ ఇచ్చారు. ఇందులో బోథ్‌పల్లి శాఖ వారు రూ. 50,000 , బోథ్‌పల్లి (భీమన్‌గోంది) వారు రూ. 20,000 , సొన్నాల (శాంతిగూడ) వారు రూ. 30,000 పర్సవాడ వారు రూ. 60,000 విరాళంగా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్సుకోల లక్ష్మీబాయి–గంగారం, గ్రామ పటేల్ మర్స్ కోల పవన్ పటేల్, మర్సుకోల పరివార్, ఉమ్మడి జిల్లా చుట్టుపక్కల మహారాష్ట్ర కులపెద్దలు, కటోడాలు, పటేళ్లు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఖానాపూర్ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 42వ బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

ఖానాపూర్ నవంబర్ 15 (ప్రజా జ్యోతి) వెంకటాద్రి సమస్థానం బ్రహ్మండే నాస్తికించిన వెంకటేశ సమో దేవో నభూతో న భవిష్యతి ఉత్తర వాహిని పవిత్ర గోదావరి గౌతమి తీరా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 42వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ముస్తాబయింది నవంబర్ 20 నుండి 25 వరకు ఆరు రోజుల పాటు ఉత్సవాలు ఆలయ పురోహితులు వేద పండితులు చక్రపాణి నరసింహామూర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుఅడగట్ల రాజన్న నిమ్మల రమేష్ ను ఒక ప్రకటనలో తెలిపారు ఖానాపూర్ పట్టణంలోని పద్మావతీ నగర్‌లో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 42వ వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న, ప్రధాన కార్యదర్శి పోలంపెల్లి రమేష్, కోశాధికారి ఉషకోల సుధాకర్, ఉపాధ్యక్షులు తుమ్మనపెల్లి లక్ష్మణ్, లింగాల రాము, సంయుక్త కార్యదర్శి నడిమెట్ల రమేష్, కార్యవర్గ సభ్యులు రాం చిన్న భీమన్న,లింగాల లక్ష్మణ్, వెన్నం అంజయ్య, షికారి శంకర్, పద్మావతినగర్ యూత్ అధ్యక్షులు కుందారపు లక్ష్మీ నారాయణ, అంకార అశోక్, రామ్, అన్వేష్, రాపెల్లి రాజు యాదవ్, తదితరులు బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణాన్ని, రాజగోపురాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. యజ్ఞాచార్యులు చక్రపాణి వాసుదేవాచార్యులు, డాక్టర్ చక్రపాణి నరసింహమూర్తి, అర్చకులు నిమ్మగడ్డ సందీప్ శర్మల పర్యవేక్షణలో వేదమంత్రోచ్ఛారణల మధ్య ఆరు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా 20వ తేదీ శుక్రవారం సాయంత్రం 6:00 గంటల నుండి పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అంకురారోపణం, కులదేవతా స్థాపన, హారతి, తీర్థప్రసాద వితరణ, 21వ తేదీ శనివారం ఉదయం ప్రాతఃకాల పూజలు, యాగశాల ప్రవేశం అగ్ని ప్రతిష్ఠ, ధ్వజారోహణం. ఉదయం 11:00 గంటలకు శ్రీ స్వామి వారి కళ్యాణోత్సవం, తదుపరి భక్తులకు భారీ అన్నప్రసాద వితరణ, ?22వ తేదీ ఆదివారం శ్రీ మహాలక్ష్మీ యాగం, సుదర్శన యాగం, యజ్ఞం, ఆలయ బలిహరణం, సాయంత్రం హవన బలిహరణాదులు. 23వ సోమవారం ఉదయం 11:00 గంటలకు ముత్తైదువులకు సామూహిక కుంకుమార్చనలు, సాయంత్రం 6:00 గంటలకు ముత్తైదువులచే దీపారాధన, 24వ తేదీ మంగళవారం ఉదయం హవన బలిహరణాదులు; సాయంత్రం 6:00 గంటలకు రథయాగం, రథబలి, ఆకాశదీపం, లడ్డు లక్కీ డ్రా పట్టణ పురవీధులలో శ్రీ స్వామి వారి రథోత్సవం (జాతర). 25వ తేదీ బుధవారం ఉదయం యజ్ఞపూర్ణాహుతి, సాయంత్రం నాగవెల్లి, ఏకాంతోత్సవం, మహదాశీర్వచనంతో ఉత్సవాల ముగింపు జరుగునని తెలిపారు.పట్టణ మరియు పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి, శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరారు.



దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ



నేరడిగొండ, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):మండలంలోని కుంటాల బి గ్రామంలో ఆదివారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఆత్రం గంగారాం ముఖ్య అతిథిగా హాజరై, స్వయంగా దూడలకు నట్టల నివారణ మందులు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. పాడి రైతులు తమ పశువులు, దూడల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సకాలంలో నట్టల నివారణ మందులు వేయించడం వల్ల దూడలు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు పశు సంపదను కాపాడుకోవచ్చని తెలిపారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు రైతులు పశువైద్యుల సూచనలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, గ్రామ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

బిర్సా ముండా జయంతిలో బుర్స పోచయ్యకు ఘన సన్మానం

ఆదివాసీ సేవలకు గుర్తింపుగా కలెక్టర్, ఎంఎ

ీ చేతుల మీదుగా సత్కారం





ఆసిఫాబాద్ నవంబర్ 15 ప్రజా జ్యోతి భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఉట్నూర్‌లోని పీఎంఆర్సీ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆదివాసీ కొలావర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్యను ఘనంగా సన్మానించారు. ఆదివాసీ సమాజానికి, గిరిజనుల సంక్షేమానికి ఆయన చేస్తున్న నిరంతర సేవలను గుర్తించి ఈ సత్కారం అందజేశారు.ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్, ఎంపీ గోడం నగేష్ చేతుల మీదుగా పోచయ్యకు శాలువా కప్పి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో కూడా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్, ఐటీడీఏ పీవోలతో కలిసి బుర్స పోచయ్య భోజనం చేశారు. తన సేవలను గుర్తించి సన్మానించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, ఆదివాసీల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు.

మట్కా నిర్వహిస్తున్న వ్యక్తులు అరెస్ట్ ...

అక్రమ మట్కా కార్యకలాపాలపై ఎస్ఐ కే. రమేష్ ఉక్కుపాదం...



బెజ్జూరు నవంబర్ 15 (ప్రజా జ్యోతి):మండలంలోని చిన్న సిద్దాపూర్ గ్రామ శివారులో ఆన్ లైన్ ఐడీల ద్వారా మట్కా గేమ్ నిర్వహిస్తూ అమాయక ప్రజలను జూదం వైపు ప్రేరేపించి, వారి డబ్బులను కాజేస్తున్నారనే నమ్మ దగిన సమాచారం అందింది. వెంటనే స్పందించిన పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకోగా, ముగ్గురు వ్యక్తులు ఆన్‌లైన్ ఐడీల ద్వారా మట్కా గేమ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పోలీసులను గమనించిన గుర్లె శ్రీకాంత్ అనే వ్యక్తి అక్కడి నుంచి పరారవగా, కజ్జకరి నిఖిల్ మరియు కొట్రంగి కార్తీక్ అనే ఇద్దరు వ్యక్తులను పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.పట్టుబడిన వ్యక్తుల వద్ద నుంచి 4 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్లు మరియు నగదు రూ.400/- స్వాధీనం చేసుకుని సీజ్ చేయడం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి పట్టుబడిన ఇద్దరు వ్యక్తులతో పాటు పరారీలో ఉన్న మరో వ్యక్తిపై కేసు నమోదు పరారీలో ఉన్న గుర్లె శ్రీకాంత్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఆన్‌లైన్ మట్కా, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలి. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయి. ఎక్కడైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ కే రమేష్ అన్నారు...

తాగి నడిపితే జైలుకు.. జాగ్రత్తగా నడిపితే ఇంటికి

18 ఏళ్లు నిండనిదే బండి తాళం ముట్టోద్దు

నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు సోన్ ఎస్సై గోపి



సోన్ నవంబర్ 15 (ప్రజాజ్యోతి):మండలంలోని కడ్తాల్ గ్రామ సమీపంలో బైపాస్ బ్రిడ్జి దగ్గర సోన్ ఎస్సై గోపి ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారి మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీల్లో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపే వారిని గుర్తించి హెచ్చరికలు జారీ చేశారు. 18 ఏళ్లు నిండని పిల్లలకు వాహనము ఇవ్వడం చట్టరీత్యా నేరం మాత్రమే కాదు, అది వారి ప్రాణాలకు మీరే ముప్పు తెచ్చి పెట్టడం అవుతుంది. చట్టం ప్రకారం తల్లిదండ్రులకు భారీ జరిమానా తో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉందని, అదేవిధంగా మద్యం సేవించి వాహనం నడపడం అంటే మృత్యువును ఆహ్వానించడమే మీరు తాగిన మత్తులో స్టీరింగ్ పట్టుకున్నప్పుడు మీ ఇంట్లో మీ కోసం ఎదురు చూస్తున్న తల్లిదండ్రులు, భార్య,పిల్లల ముఖాలను ఒక్కసారి గుర్తు చేసుకోండి ఒక్క క్షణం నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని జీవితాంతం చీకట్లోకి నెట్టేస్తుంది. తాగి డ్రైవింగ్ చేయకండి అని తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో పురుగుల అన్నం.. విద్యార్థుల నిరసన....



బెజ్జూర్ నవంబర్ 15(ప్రజాజ్యోతి): కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు అందించే భోజనంలో పురుగులు రావడంతో విద్యార్థినులు ఆందోళన వ్యక్తం చేస్తూ నిరసన తెలి పారు. భోజన నాణ్యతపై ఉపాధ్యాయులు పట్టించుకోవడం లేదని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు.విషయం తెలుసుకున్న ఎంఈఓ సునీత పాఠశాలను సందర్శించి పరిస్థితులను పరిశీలిం చారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. సమస్యలను పరిష్కరించి, ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామ సర్పంచ్ దుర్గం సరోజ పాఠశాలకు చేరుకుని విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని, వారి సమస్యల పరిష్కా రానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.విద్యార్థులకు నాణ్యమై న భోజనం అందించాలని, పాఠశాల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థినులు కోరుతున్నారు.

గూడెంగుట్టలో వైభవంగా కార్తీక వ్రతాలు

కిటకిటలాడిన శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం

376 మంది దంపతులచే సామూహిక సత్యనారాయణ వ్రతాలు

కార్తీక దీపాలతో వెలిగిపోయిన ఆలయ ప్రాంగణం



దండేపల్లి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గూడెంగుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం కార్తీక శుద్ధ షష్టి సందర్భంగా భక్తులతో పోటెత్తింది. కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లాతో పాటు ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఆదివారం ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో భక్తుల కోలాహలం కనిపించింది. ఈ సందర్భంగా ఆలయంలో మొత్తం 376 మంది దంపతులు భక్తిశ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆచరించారు. సాయంత్రం వేళ మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి, ప్రత్యేక పూజలు నిర్వహించి దీప దానాలు సమర్పించారు. దీపాల కాంతులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు..

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ముందస్తుగా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యార్థం తాగునీటి వసతి కల్పించడంతో పాటు, వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా తగిన నియంత్రణ చర్యలు చేపట్టారు.

సోనాలలో భగవాన్ బీర్సాముండా 151 వ జయంతి వేడుకలు



సోనాల, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):సోనాల మండల కేంద్రం లో గిరిజనుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండ 151వ జయంతి అత్యంత వైభవంగా జరిగింది . ఆదివాసి నాయకులు జుగ్నక్ మారుతి మాట్లాడుతూ.. బీర్సా ముండా చేసినటువంటి సేవలు ఈ దేశంలో ఉన్న గిరిజన ప్రజలకు, వారి యొక్క సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ. అదేవిధంగా బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా పెత్తందారి భూస్వామ్య జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా, మహా ఉద్యమాన్ని సృష్టించి జల్ జంగల్ జమీన్ అనే ఉద్యమాన్ని నిర్మించి, ఒక గొప్ప ఉద్యమాన్ని తీసుకురావడం జరిగింది. మావా నాటే మావా రాజ్ అనే నినాదాన్ని తీసుకువచ్చి హక్కులతో పాటు అధికారం కావాలని, భారత రాజ్యాంగబద్ధంగా సొంతరాజ్యాన్ని నిర్మించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సార్ మేడి లక్ష్మణ్, ఆత్రం గంగాధర్, తులసిరామ్, కొడప జంగు, జైతుపటేల్, వజ్జర్ సర్పంచ్ లక్ష్మణ్, బీజేపీ నాయకులు డిగోడె విష్ణు, నాయకులు కొండమడుగు గణేష్ మహారాజ్ పాల్గొనడం జరిగింది.

ఘనంగా భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలు

ఆదివాసీ పెద్దలకు సన్మానం..

ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు



ఆసిఫాబాద్, నవంబర్ 15 ప్రజా జ్యోతి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జనజాతీయ గౌరవ దివస్‌ను పురస్కరించుకొని భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆదివాసీ పెద్దలు, గిరిజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, జల్.. జంగల్.. జమీన్ పరిరక్షణ కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు.అనంతరం ఆదివాసీ సమాజ పెద్దలను గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ శాలువాలతో సన్మానించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నా యి. పీఎం జన్‌మన్, పీఎం జుగా పథకాల అమలులో కృషి చేస్తున్న ఎన్‌సీఆర్‌పీలను అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగ, గిరిజన సంఘాల నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గినా.. వినియోగదారులకు దక్కని ప్రయోజనం...!!!!

నాడు.. నేడు అదే ఎంఆర్పీ.. తగ్గిన పన్ను భారం వ్యాపారులకే లాభమా? పాత ధరలకే విక్రయాలు.. పరిమాణం తగ్గిస్తూ వినియోగదారులకు వడ్డింపు

అధికారుల తనిఖీలు చేపట్టి వినియోగదారులకు న్యాయం చేయాలి తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాట్సో) ప్రతినిధి శంకర్ లాల్ చౌరసియా

మంచిర్యాల, 15, నవంబర్ (ప్రజాజ్యోతి):కేంద్ర ప్రభుత్వం 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు సుమారు 400 రకాల వస్తువులపై వస్తు సేవల పన్ను (జీఎస్టీ) తగ్గించినప్పటికీ, ఆ ప్రయోజనం సామాన్య వినియోగదారులకు పూర్తిస్థాయిలో అందడం లేదని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాట్సో) ప్రతినిధి శంకర్ లాల్ చౌరసియా ఆదివారం ఆవేదన వ్యక్తం చేశారు. పలు రకాల వస్తువులపై పన్ను శాతాన్ని తగ్గించినా మార్కెట్లో మాత్రం పాత గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్పీ) ప్రకారమే విక్రయాలు కొనసాగుతున్నాయన్నారు .ఆహార పదార్థాలు, నిత్యావసర వస్తువులైన నమకీన్, భుజియా, సాస్‌లు, పాస్తా, ఇన్‌స్టంట్ నూడుల్స్, చాక్లెట్లు, కాఫీ, కార్న్‌ఫ్లేక్స్, వెన్న, నెయ్యి తదితర వస్తువులపై గతంలో 12 శాతం, 18 శాతంగా ఉన్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించారని తెలిపారు. అల్ట్రా హై టెంపరేచర్ పాలు, పనీర్‌పై పన్నును 5 శాతం నుంచి సున్నాకు తగ్గించగా, భారతీయ రొట్టె రకాలపై జీఎస్టీని పూర్తిగా తొలగించారని వివరించారు. ఎయిర్ కండిషనర్లు, డిష్‌వాషింగ్ యంత్రాలు, టీవీలపై 28 శాతంగా ఉన్న పన్నును 18 శాతానికి తగ్గించారని తెలిపారు .అదేవిధంగా చిన్న కార్లు, 350 సీసీ వరకు మోటార్ సైకిళ్లు, త్రిచక్ర వాహనాలు, బస్సులు, ట్రక్కులు, అంబులెన్స్‌లపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారని తెలిపారు. ఆటో విడిభాగాలపై 18 శాతం ఏకరీతి పన్ను అమలు చేస్తున్నారని, వ్యవసాయ పరికరాలపై 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారని పేర్కొన్నారు. క్యాన్సర్, అరుదైన వ్యాధుల చికిత్సకు ఉపయోగించే కొన్ని ఔషధాలపై పన్ను తగ్గించడంతో పాటు 33 రకాల ప్రాణరక్షక మందులపై జీఎస్టీని పూర్తిగా తొలగించారని తెలిపారు. వ్యక్తిగత ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపైనా పన్ను మినహాయింపు కల్పించారని గుర్తుచేశారు.

తగ్గిన పన్ను.. తగ్గని ధరలు....

ఇన్ని రకాల వస్తువులపై పన్ను తగ్గించినప్పటికీ మార్కెట్లో పాత ఎంఆర్పీలకే విక్రయాలు జరగడం ఆందోళన కలిగిస్తోందని శంకర్ లాల్ చౌరసియా అన్నారు. కొన్ని వస్తువులపై సుమారు 13 శాతం, మరికొన్ని వస్తువులపై 7 శాతం వరకు ధరల ప్రయోజనం వినియోగదారులకు అందాల్సి ఉన్నప్పటికీ, వాస్తవంగా ధరల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదన్నారు. కొన్ని ఉత్పత్తులపై పన్నును పూర్తిగా సున్నా చేసినా ఆ మేరకు ధరలు తగ్గించి విక్రయించడం లేదని విమర్శించారు. మరోవైపు బిస్కెట్లు, భుజియా, కేకులు, బ్రెడ్లు, చాక్లెట్లు వంటి ప్యాకేజ్డ్ ఆహార పదార్థాల విషయంలో ధరలు అలాగే ఉంచి, ప్యాకెట్లలోని వస్తువుల పరిమాణాన్ని మాత్రం తగ్గిస్తున్నారని ఆరోపించారు. తూనికలు, కొలతల శాఖ నిబంధనల ప్రకారం ప్రతి గ్రామానికి వర్తించే ధరను పరిగణనలోకి తీసుకుంటే కొన్ని వస్తువుల ధరలు బంగారం ధరలతో పోటీ పడుతున్నాయనే పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు.

హోటళ్లలోనూ తగ్గుతున్న ఆహార పదార్థాల పరిమాణం....

టీ, కాఫీ విషయంలోనూ వినియోగదారులకు అందించే పరిమాణం క్రమంగా తగ్గుతోందని ఆయన అన్నారు. గతంలో 150 మిల్లీలీటర్ల పరిమాణంలో అందించే టీ, కాఫీ ప్రస్తుతం 60, 30 మిల్లీలీటర్లకు పరిమితమవుతున్నాయని విమర్శించారు. భవిష్యత్తులో చుక్కలు చుక్కలుగా టీ, కాఫీ విక్రయించే పరిస్థితి వస్తుందేమోనని వ్యంగ్యంగా ప్రశ్నించారు. హోటళ్లలో ఇడ్లీ, దోశ, వడ వంటి అల్పాహార పదార్థాల పరిమాణం కూడా రోజురోజుకూ తగ్గుతోందని తెలిపారు .

అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి....



జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే ప్రయోజనం వ్యాపారులకే పరిమితం కాకుండా నేరుగా వినియోగదారులకు అందేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని శంకర్ లాల్ చౌరసియా కోరారు. పాత ఎంఆర్పీతో విక్రయాలు, ప్యాకెట్లలో పరిమాణం తగ్గింపు, తూనికలు, కొలతల నిబంధనల ఉల్లంఘన వంటి అంశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సరైన ధరకు, నిర్ణీత పరిమాణంలో నాణ్యమైన వస్తువులు వినియోగదారులకు అందేలా చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాట్సో) తరపున ప్రతినిధి శంకర్ లాల్ చౌరసియా డిమాండ్ చేశారు.

సీపీఐ పార్టీ పునర్నిర్మాణానికి కార్యకర్తలు కృషి చేయాలి

శాఖలు, మండల కమిటీల ను బలోపేతం చేసి జిల్లా నూతన కమిటీ నిర్మాణానికి సిద్ధం కావాలి

సీపీఐ జిల్లా కన్వీనర్ ఎస్. విలాస్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15,(ప్రజా జ్యోతి) ఖానాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఉట్నూర్, ఇంద్ర వెల్లి, నార్నూర్ మండలాల సీపీఐ ముఖ్య కార్యకర్తల స మావేశం ఉట్నూర్ మండల కేంద్రంలో పాత గోదాం ఆవరణలో కామ్రేడ్ ఫయాజ్, అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి సీపీఐ ఆది లాబాద్ జిల్లా కన్వీనర్ కామ్రేడ్ ఎస్. విలాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భం గా ఎస్. విలాస్ మాట్లాడుతూ, గత నెల 12 వ తేదీన నిర్వహించిన సీపీ ఐ ఆదిలాబాద్ జిల్లా విస్తృ తస్థాయి కౌన్సిల్ సమావేశం లో పూర్తిస్థాయి చర్చల అ నంతరం సీపీఐ రాష్ట్ర సహా య కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు కామ్రేడ్ కళావేణ శంకర్ సమక్షంలో ఆదిలాబాద్ జిల్లా కమిటీని రద్దు చేసినట్లు తెలిపారు.జిల్లాలో పార్టీని తిరిగి పున ర్నిర్మించేందుకు పార్టీ సభ్యు లు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపుని చ్చారు. గ్రామాలు, పట్టణాల్లో పార్టీ శాఖలను బలోపే తం చేయడంతో పాటు మండల కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని, శాఖల మహాసభలను నిర్వహించి పా ర్టీ సభ్యత్వాన్ని పెంచాలని సూచించారు. డిసెంబర్ 26 నాటికి సభ్యత్వ నమోదు ప్ర క్రియను పూర్తి చేసి రాష్ట్ర స మితికి వివరాలు అందించాలని తెలిపారు. పార్టీ సాహి త్యాన్ని అధ్యయనం చేస్తూ, కమ్యూనిస్టు సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరా రు.పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటుంద ని పేర్కొన్న ఆయన,జిల్లాలో జనసేవాదళ్‌ను నిర్మించడంతో పాటు కళా కారులను ప్రోత్సహించేందుకు ప్రజానా ట్యమండలి, ఇతర ప్రజా సంఘాలను బలోపేతంచే యనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండలాల వారీగా బాధ్యులకు బాధ్య తలు అప్పగించామని, వారు తమకు కేటాయించిన మండలాల్లో పర్య టించి పార్టీ శాఖలను బలో పేతం చేయాలని సూచించారు. అలాగే, 2027 సంవత్సరానికి సంబంధించిన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను పా ర్టీ ఆవిర్భావ దినోత్సవమైన డిసెంబర్ 26లోగా పూర్తి చేయాలని పిలుపుని చ్చారు. రాజకీయ అంశాలపై మాట్లా డుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్), ఎన్నికల వ్యవస్థకు సంబంధించిన అంశాలపై సీపీఐ తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తోందని తెలిపారు. ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుంచి తొలగిం చాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభు త్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల ను అమలు చేయాలని కో రారు. ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా వెనుక బా టుతనాన్ని తొలగించేందు కు సమగ్ర చర్యలు చేపట్టా లని డిమాండ్ చేశారు.ఉ



ట్నూర్, ఇంద్రవెల్లి, నార్నూ ర్ మండలాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యమాలు చేపట్టడానికి వెన కాడబొమని రాష్ట్ర ప్రభుత్వా న్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సిర్ర దేవేం దర్, చిల్కా దేవిదాస్, ఏఐ కెఏఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఐ నాయకులు మాడవి నగేష్, జడే నాందేవ్, ఎస. రమేష్, ఎస్ కె బాబా, రోయిని, సులోచన బాయి, శివ బాయి, ఇర్ఫాన్, లక్ష్మి, అమీనా బి, రేష్మ, భీం బాయి తదితరులు పాల్గొ న్నారు.

వరూర్ గ్రామ సర్పంచ్‌ఆత్రం సంతోష్ బీజేపీలో చేరిక



బేల, నవంబర్ 15, (ప్రజా జ్యోతి) బేలా మండలం వరూర్ గ్రా మ పంచాయతీ సర్పంచ్ ఆత్రం సంతోష్ ఆదివారం ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సర్పంచ్ కు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతం పెంచాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15,(ప్రజా జ్యోతి) జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షాఅధికారులను ఆదేశిం చారు. ఆదివారం సాయంత్రం క్యాంపు కార్యాలయం నుంచి ప్ర ధానోపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులతో గూగుల్ మీట్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాఠశాలల వారీగా హాజరు శాతం, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు, ప్రభుత్వ కా ర్యక్రమాల అమలుపై సమీ క్షించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వ హిం చే సమీక్షలో భాగంగా వెలు వడిన నివేదిక ప్రకారం జిల్లా లో ఎఫ్‌ఆర్‌ఎస్ హాజరు శాతం రాష్ట్ర సగటు కంటే త క్కువగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రం లో విద్యార్థుల హాజ రు సగటు 89 శాతం ఉండగా, ఆదిలాబాద్ జిల్లాలో కేవలం 74 శాతం మాత్రమే నమోదవుతోందని, ఉపాధ్యా యుల హాజరు రాష్ట్ర సగటు 90 శాతానికి పైగా ఉండ గా జిల్లాలో 80 శాతానికే ప రిమితమైందని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యా యుల హాజరు శాతాన్ని గ ణనీయంగా పెంచాలని ప్ర ధానోపాధ్యాయులను ఆదే శించారు. పండుగ సెలవుల అనంతరం కేజీబీవీ వసతి గృహాలకు తిరిగి రాని వి ద్యార్థులను గుర్తించి, వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలకు తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో కమ్యూనిటీ మొబిలైజే షన్ చేపట్టాలని, పంచాయ తీ కార్యదర్శులు, ఎంపీడీఓ ల సహకారంతో విద్యార్థుల హాజరును మెరుగుపరచాలని సూచిం చారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేందుకు చేపట్టిన 'ఫిజిక్స్ వాలా' కార్యక్రమంలో ఉపాధ్యాయు లందరూ తప్పనిసరిగా రిజి స్ట్రేషన్ చేసుకోవాలని ఆదే శించారు. ప్రతిరోజూ విద్యా ర్థులతో సంబంధిత సబ్జెక్టు ల్లో ప్రాక్టీస్ చేయించి అభ్యా సన సామర్థ్యాలను మెరుగు పరచాలన్నారు. ఈ ఆదేశా ల అమలులో వచ్చే గురువారం నాటికి ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించా లని, లేనిపక్షంలో సంబంధిత అధికారులతో ప్రత్యక్ష సమావేశం నిర్వహించి తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల హాజరు మెరుగుదల విషయంలో అధికారులు, ప్రధా నోపాధ్యాయులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమా వేశంలోడి ఈ ఓ మాధవి, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ అభినందనీయం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15,(ప్రజా జ్యోతి) సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హిందూ ధార్మిక, సాంస్కృతి క కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు.ఆదివారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్‌ను సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సంద ర్భంగా కార్తీక మాసంలో నిర్వహించనున్న కార్తీక దీపో త్సవం ఏర్పాట్లను వివరించారు.ఈ కార్యక్రమంలో సమితి కోశాధికారి సంతోష్ అగర్వాల్ పాల్గొన్నారు.

మంచిర్యాల నుంచి అరకు, వైజాగ్‌కు ప్రత్యేక విహార యాత్ర

ఆర్టీసీ మంచిర్యాల డిపో మేనేజర్ నరేశ్ కుమార్



మంచిర్యాల, 15, నవంబర్ (ప్రజాజ్యోతి):పర్యాటకులు, భక్తుల సౌకర్యార్థం మంచిర్యాల నుంచి అరకు, విశాఖపట్నం ప్రాంతాల కు ప్రత్యేక విహార యాత్రను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ మంచి ర్యాల డిపో మేనేజర్ నరేశ్ కుమార్ తెలిపారు. ఈ నెల 25వ తేదీ రాత్రి 8 గంటలకు మంచిర్యాల నుంచి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతుందని తెలిపారు .ఈ యాత్రలో భాగంగా అన్నవరం, అరకు, బొర్రా గుహలు, సింహాచలం ఆలయం, విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ తదితర పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించే అవకాశం ఉంటుందని వివరించారు. ఒక్కొక్కరికి ప్రయాణ ఛార్జీ రూ.4,600గా నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తి గల పర్యాటకులు ఈ ప్రత్యేక యాత్రను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ సూచించారు.

ఆకట్టుకున్న సాధన శూరుల విన్యాసాలు, వీరత్వ ప్రదర్శనలు

జన్నారం,నవంబర్15(ప్రజాజ్యోతి) జన్నారం మండల కేంద్రంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాధన శూరుల విన్యాసాలను ఘనంగా నిర్వహించారు.కరీంనగర్ జిల్లా చల్లూరు గ్రామానికి చెందిన చింతకింది సుదర్శన్, చిందకింది మధుసూదన్, బాలు, రాజు, అశోక్, క్రాంతి బృందం ప్రదర్శించిన విన్యాసాలు, వీరత్వ ప్రదర్శనలు గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాంప్రదాయ కళలు, వీరత్వం, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన ప్రదర్శనలను గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు ఆడెపు లక్ష్మీనారాయణ, అధ్యక్షులు శెట్టిపల్లి కృష్ణ, ఉపాధ్యక్షులు కందుల రమేష్, ప్రధాన కార్యదర్శి అయ్యారు శ్రీనివాస్, కోశాధికారి రాజమౌళి, ఆడెపు లక్ష్మీనారాయణ, గోనె సత్యం, భూషణ్, రాము, నరేందర్, రంజిత్,



వేణు, శ్రీనివాస్ తదితరులు, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గవర్నర్ సమక్షంలో రెడ్‌క్రాస్ నూతన ప్రతినిధుల ప్రమాణ స్వీకారం

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 15 ,(ప్రజాజ్యోతి) హైదరాబాద్ లోని లోక్‌భవన్‌లో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సమక్షంలో నిర్వహించిన తెలంగాణ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన రాష్ట్ర, జిల్లా ప్రతినిధుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి నిర్మల్ జిల్లా నుంచి రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు సామనపల్లి రాఘవులు, జిల్లా చైర్మన్ గొజ్జా జనార్దన్ హాజరయ్యారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో సామనపల్లి రాఘవులు 'నశా ముక్త్ భారత్ అభియాన్' విభాగం నుంచి రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గవర్నర్‌ను సత్కరించి, నిర్మల్ జిల్లాలో రెడ్‌క్రాస్ సేవల విస్తరణకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. జిల్లాలో



నిర్వహించనున్న వివిధ సేవా కార్యక్రమాలకు గవర్నర్‌తో పాటు రాష్ట్ర చైర్మన్ దాన కిశోర్ ను ఆహ్వానించారు.

జైనథ్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

మద్యం మత్తులో జరిగిన గొడవతో వ్యక్తిని హత్య చేసిన ఇద్దరు నిందితులు కేబుల్ వైర్‌తో గొంతు బిగించి హత్య చేసిన నిందితులు

హత్యకు ఉపయోగించిన కేబుల్ వైర్, కాల్చివేసిన దోతి స్వాధీనం జైనథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రావణ్ కుమార్

సీసీటీవీ, సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించిన పోలీసులు

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15,(ప్రజా జ్యోతి) జైనథ్ గ్రామానికి చెందిన గట్టు నారాయణ హత్య కేసు ను జైనథ్ పోలీసులు ఛేదించి ఇద్దరు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకు న్నట్లు జైనథ్ సర్కిల్ ఇన్స్పె క్టర్ జి. శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ ఘటన పై గట్టు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జైనథ్ పోలీస్ స్టేషన్‌లో యు/సెక్షన్ 103 బిఎన్ ఎస్ తో కేసు నమోదు చేసిదర్యా ప్తు ప్రారంభించారు.దర్యాప్తు లో భాగంగా2026 నవంబర్ 6, 7 తేదీల మధ్య రాత్రి జైన థ్ గ్రామానికి చెందిన గట్టు నారాయణను ఇద్దరు వ్యక్తులు హత్య చేసిన ఘటనలో సీసీటీవీ ఫుటేజీ, ఇతర సాం కేతిక ఆధారాల ద్వారా నిందితులను గుర్తించి అదుపు లోకి తీసుకున్నట్లు తెలిపారు.

హత్యకు దారితీసిన ఘటన వివరాలు

జైనథ్ గ్రామానికి చెందిన ఇప్ప ఈశ్వర్, తోయగూడ గ్రామానికి చెందిన పెరిక తి రుపతి ఇద్దరూ చిన్ననాటి స్నేహితులు. తిరుపతి జైన థ్ గ్రామానికి చెందిన అమ్మా యిని వివాహం చేసుకోవ డంతో తరచుగా తన అత్త గారింటికి వచ్చేవాడు. ఈ సమయంలో ఇద్దరూ కలిసి మద్యం సేవించేవారు. 202 6 నవంబర్ 6వ తేదీసాయం త్రం సుమారు 5 గంటల సమయంలో జైనథ్ బస్టాండ్ వద్ద ఈశ్వర్ కు తిరుపతి కలిశాడు. ఇద్దరూ కలిసి వైన్స్ వద్ద మద్యం సేవించారు. అనంతరం తిరుపతి తన భార్య వద్ద నుంచి రూ.5 00 తీసుకొని వచ్చి ఇద్దరూ మరోసారి మద్యం కొనుగోలు చేసి పత్తి చేనుకు సమీ పంలోని రాళ్ల కట్టపై కూర్చొని మద్యం సేవించారు.ఆ సమయంలో మద్యం మ త్తులో ఉన్న గట్టు నారాయ ణ, అదేళ్లతో కలిసి వైన్స్ వైపు వస్తుండగా, నారాయణ భుజం తిరుపతికి తగలడంతో తిరుపతి అసభ్య పదజాలంతో దూషించాడు. దీనికి స్పందించిన నారాయణ తిరుపతి చెంపపై కొట్టి అక్కడి నుంచి వెళ్లిపోయా డు.ఈ ఘటన తో ఆగ్రహానికి గురైన తిరుపతి, నారాయణను ఎలాగైనా చంపాలని ఈ శ్వర్‌తో చెప్పగా, ఈశ్వర్ కూడా అంగీకరించాడు. అనంతరం ఇద్దరూ కలిసి వై న్స్ వద్ద మద్యం కొనుగోలు చేసి, బైక్ బ్రేక్ కేబుల్ వైర్ తీ సుకొని నారాయణ కోసం వేచి చూశారు.రాత్రి సుమా రు 9:30 గంటల సమయంలో నారాయణ జైనథ్ ప్రధాన రహదారి వైపు నడుచు కుంటూ వెళ్తుండగా, ఇద్దరూ అతడిని వెంబడించారు. రహదారి పక్కన ఉన్న డ్రైనే జీ వద్ద అదును చూసి నారాయణను పత్తి చేనులోకి తోసి, ముఖం, పొట్టపై పిడిగు ద్దులు గుద్దుతూ చేనులోకి తీసుకెళ్లారు. అనంతరం ముందుగా తెచ్చుకున్న కే బుల్ వైర్‌తో నారాయణ మె డకు బిగించి ఊపిరాడ కుం డా చేసి హత్య చేశారు.నారాయణ మృతి చెందిన ట్లు నిర్ధారించుకున్న అనంతరం అతడి జేబులో ఉన్న నగదు, దోతి, హత్యకు ఉప యోగించిన కేబుల్ వైర్‌ను తీసుకొని అక్కడి నుంచి వెళ్లిపోయారు. తమపై అనుమానం రాకుండా ఉండేందుకు మరుసటి రోజు ఉదయం వరకు చేనులోనే ఉండి, అనంతరం నీరాల గ్రా మానికి వెళ్లి మద్యం సేవించి బస్సులో జైనథ్‌కు తిరిగి వ చ్చారు.హత్యకు ఉపయో గించిన కేబుల్ వైర్, నారాయణ దోతిని పందుల కోసం ఏర్పాటు చేసిన కూటురులో కాల్చివేసినట్లు నిందితులు విచారణలో వెల్లడించారు.



నిందితుల వివరాలు:

ఇప్ప ఈశ్వర్ (38), కిషన్, జైనథ్ గ్రామం, మండలం, ఆదిలాబాద్ జిల్లా.పెరిక తిరుపతి (39), ఉషన్న, తోయగూడ గ్రా మం, సత్నాల మండలం, ఆదిలాబాద్ జిల్లా అని వివరించారు.నిందితుల వద్ద నుంచి నగదు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సీసీటీవీ ఫుటేజీ, ఇతర సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి కేసును ఛేదించినట్లు జైనథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రా వణ్ కుమార్ తెలిపారు. హ త్య వంటి తీవ్రమైన నేరాల కు పాల్పడే వారిపై చట్టప రంగా కఠిన చర్యలు తీసు కుంటామని తెలిపారు.


పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సింగరేణి ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధుల నియామకం

నలుగురు సంఘాల తరఫున ఎనిమిది మందికి అవకాశం..

ఈ నెల 19న హైదరాబాద్‌లో కీలక సమావేశం

మంచిర్యాల, 15, నవంబర్ (ప్రజాజ్యోతి):ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై అధ్యయనం చేసేందుకు పర్యటిస్తున్న పార్లమెంటరీ కమిటీతో సమావేశంలో పాల్గొనేందుకు సింగరేణి సంస్థలోని నాలుగు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘాల ప్రతినిధులను యాజమాన్యం నియమించింది. ఈ మేరకు సింగరేణి కార్పొరేట్ పర్సనల్ విభాగం ఎస్సీ, ఎస్టీ లైజన్ సెల్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 19న హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ తాజ్ కృష్ణ హోటల్‌లో మధ్యాహ్నం 2.30 నుంచి 3 గంటల వరకు పార్లమెంటరీ కమిటీ సభ్యులతో సమావేశం జరగనుంది. ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీల ప్రాతినిధ్యం, వారికి అమలు చేస్తున్న సంక్షేమ చర్యలపై కమిటీ సంఘాల ప్రతినిధులతో చర్చించనుంది. సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నుంచి అధ్యక్షుడు ఈ. రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావు; సింగరేణి ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నుంచి అధ్యక్షుడు డి. పంతుల, ప్రధాన కార్యదర్శి భూక్యా నాగేశ్వరరావు; సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నుంచి సీనియర్ ఉపాధ్యక్షుడు అరేపల్లి రాంచందర్, ప్రధాన కార్యదర్శి గంగారపు లింగమూర్తి; సింగరేణి ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నుంచి అధ్యక్షుడు గొల్ల రమేష్, ప్రధాన కార్యదర్శి భూక్యా కృష్ణమూర్తి లను సమావేశానికి ప్రతినిధులుగా నియమించారు. నియమితులైన సంఘాల ప్రతినిధులు తమ వినతిపత్రాలను ఇంగ్లిష్, హిందీ భాషల్లో రూపొందించి రెండు ప్రతుల చొప్పున లోక్‌సభ సచివాలయానికి ఈ-మెయిల్ ద్వారా పంపించాలని యాజమాన్యం సూచించింది. అలాగే పార్లమెంటరీ కమిటీ సభ్యులు, వారితో వచ్చే అధికారులకు అందించేందుకు ఇంగ్లిష్‌లో 25, హిందీలో 20 ప్రతులు సిద్ధం చేయాలని ఆదేశించింది. ఈ సమావేశంలో జరిగే చర్చలు గోప్యంగా ఉంచాలని, సమావేశ ప్రక్రియలను వీడియో రికార్డింగ్ చేయడం, మీడియాకు లేదా ఇతర అనధికార వ్యక్తులకు వివరాలు వెల్లడించడం నిషేధమని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

బిర్సా ముండాను ప్రేరణగా తీసుకొని వికసిత్ భారత్ వైపు అడుగులు వేయాలి







భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 15 ,(ప్రజాజ్యోతి)భారతీయులంతా బిర్సా ముండాను ప్రేరణగా తీసుకొని వికసిత్ భారత్ వైపు అడుగులు వేయాలని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు.ఆదివారం స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా భారత ప్రధాని నిర్వహించిన, 'జన్ జాతీయ గౌరవ దివస్' వేడుకల్లో జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారులు కలెక్టరేట్ నుంచి వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ, భగవాన్ బిర్సా ముండా జయంతిని జన్ జాతీయ గౌరవ దివస్‌గా నిర్వహించి ఆదివాసుల ఆత్మగౌరవాన్ని పెంపొందించామని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం, ఆదివాసి హక్కుల సాధనకు పాటుపడిన గొప్ప పోరాటయోధుడు బిర్సా ముండా అని కొనియాడారు. గిరిజనుల ఉన్నతికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వివరించారు.పలువురు ఆదివాసులతో ఆయన మాట్లాడారు. వారికి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో బిర్సా ముండా చిత్రపటానికి అధికారులు, ఆదివాసీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నిహారిక మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో, గిరిజనుల హక్కుల సాధనకు ఎంతో కృషి చేశారని అన్నారు. ఉల్గులాన్ పేరుతో సాయుధ ఉద్యమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు పాటుపడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఇంతటి మహనీయుడు బిర్సా ముండా జయంతిని జన్ జాతీయ గౌరవ దివస్ గా జరుపుకోవడం అందరికీ గర్వకారణమని చెప్పారు. ఇటువంటి మహానీయుల జీవిత విశేషాలను విద్యార్థి దశ నుంచే అందరూ తెలుసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సంఘాల నాయకులు మాట్లాడుతూ, గిరిజనుల అభివృద్ధికి అధికారులు నిరంతరం తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. అన్ని పథకాలు అందేలా చూడాలన్నారు. అందరూ ఐక్యంగా ఉండి హక్కుల సాధనకు కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలోరాథోడ్ రమేష్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చవాన్ నిహారిక, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంక గారి భూమయ్య, నాయకపోడ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి మున్సీ చిన్నయ్యఅలాగే జిల్లా అధ్యక్షులు సాకి లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సొంచు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సుంకరి ముత్యం,సూరపు సాయన్న, రాజుల నారాయణ,తోడసం గోవర్ధన్, ఈఈ ఆర్డబ్ల్యూఎస్ సందీప్, ఏసీఎంవో శివాజీ, సంఘాల నాయకులు, నైకం భీమ్ రావ్, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో జరుగుతున్నది 'భారత్ సమ్మిట్' కాదు పక్కా 'యాంటీ-భారత్'కుట్ర

రాష్ట్రానికి పైసలు లేవన్న సీ ఎం రేవంత్ రెడ్డి

రాహుల్ గాంధీ పీఆర్ స్టం ట్ కోసం రూ. 1000 కోట్ల ప్ర జాధనాన్ని ఎలా తగలబెడు తున్నారు ?

జార్జ్ సోరోస్ అజెండాను మోస్తున్న కాంగ్రెస్

'ప్రోగ్రెసివ్ అలయన్స్' బండారం పై గాంధీ కుటుంబం దేశానికి సమాధానం చెప్పా

ప్రజా సమస్యలను గాలికొది , విచ్ఛిన్నకర శక్తులకు ఎర్ర తివాచీ పరుస్తున్న రేవంత్ సర్కార్

బీజేపీ జిల్లా ప్రధాన కార్యద ర్శి కోవ విజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15,(ప్రజా జ్యోతి) హైదరాబాద్ వేదికగా కాంగ్రె స్ పార్టీ నిర్వహిస్తున్న 'భారత్ సమ్మిట్'పై భారతీయ జ నతా పార్టీ (బీజేపీ) జిల్లా ప్రధాన కార్యదర్శి కోవ విజయ్ కుమార్ నిప్పులు చెరిగారు. ఈ సదస్సు రాష్ట్రానికి పెట్టు బడులు తీసుకురావడానికో,యువతకు ఉపాధి కల్పించడానికో నిర్వహిస్తున్న దికాదని, దేశంలో అరాచకం సృష్టించి అస్థిరత పాదు కొల్పేందుకు పన్నిన పక్కా 'యాంటీ-భారత్' కుట్ర అని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా కోవ విజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ దివాళాకోరుత నాన్ని, ద్వంద్వ నీతిని ఎండ గట్టారు: "రాష్ట్ర ఖజానా ఖా ళీ అయింది, బడ్జెట్ లేదు.. ఢిల్లీకి వెళ్తే చెప్పులు ఎత్తుకు పోయే దొంగల్లా చూస్తున్నారు" అంటూ నిన్నటి దాకా బీదల జపం చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఇప్పు డు 'భారత్ సమ్మిట్' పేరిట రూ. 1000 కోట్ల ప్రజాధనా న్ని మంచినీళ్లలా ఖర్చు చే యడానికి పైసలు ఎక్కడి నుంచి వచ్చాయి? ప్రజల సొమ్మును ఇలా దోచిపెట్ట డం కేవలం రాహుల్ గాంధీ మెప్పు కోసమే కదా? తెలం గాణ ప్రజల కష్టార్జితాన్ని గాంధీ కుటుంబం సేవలో తగలబెట్టడం సిగ్గుచేటు. భారతదేశ ఆర్థిక, సామాజిక వ్యవస్థలను దెబ్బతీయాల ని నిత్యం కుట్రలు పన్నే జా ర్జ్ సోరోస్ లాంటి విదేశీ వి చ్ఛిన్నకర శక్తుల కనుసన్నల్లోనే ఈ సదస్సు నడుస్తోంది. దేశ వ్యతిరేక శక్తుల మద్దతుతో కేవలం రాహుల్ గాంధీని అంతర్జాతీయ స్థాయిలో ప్రమోట్ చేసుకోవడానికి, ఆయన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి మాత్రమే ఈ వేదికను వాడుకుం టున్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను, హామీలను అమలు చేయడానికి చేతులురాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అధిష్టానం వద్ద మార్కులు కొట్టేసేందుకు వేల కోట్ల ప్రజాధనాన్ని ఇలాంటి దేశ వ్యతిరేక సదస్సులకు దుర్వినియోగం చేస్తున్నారు. రాష్ట్రంలో రైతులు, నిరుద్యో గులు అల్లాడుతుంటే, విచ్ఛి న్న కరశక్తులకు రాష్ట్ర ప్రభు త్వం వత్తాసు పలుకుతూ రాచమర్యాదలు చేయడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోం ది. అసలు ఈ 'ప్రోగ్రెసివ్ అల యన్స్' ముసుగులో ఉన్నది ఎవరు? భారత సార్వభౌమ త్వాన్ని ప్రశ్నించే విదేశీ శక్తులతో, అఅలయన్స్



తో గాంధీ కుటుంబానికి ఉన్న రహస్య సంబంధాలేమిటో దేశ ప్రజలకు తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు తెలంగాణ గడ్డను దేశ వ్యతిరేక శక్తుల రాజకీ య ప్రయోగశాలగా మార్చా లని చూస్తే ప్రజలు తగిన గు ణపాఠం చెబుతారని, ప్రజా ధనాన్ని లూటీ చేస్తున్న కాం గ్రెస్ పార్టీ కుట్రలను గడపగ డపకూ తీసుకెళ్లి ఎండగడ తామని కోవ విజయ్ కుమార్ హెచ్చరించారు.

కోలాం గూడ, గోర్యగూడ ప్రజల చిరకాల సమస్యకు తాత్కాలిక పరిష్కారం

పెద్ద వాగుపై తాత్కాలిక వంతెన నిర్మాణం

– సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



కేరమెరి,నవంబర్ 15 ప్రజా జ్యోతి కేరమెరి మండలం తుమ్మగూడ గ్రామపంచాయతీ పరిధిలోని కోలాం గూడ, గోర్యగూడ గ్రామాల ప్రజల చిరకాల సమస్యకు తాత్కాలిక పరిష్కారం లభించింది. ఆ రెండు గ్రామాలకు వెళ్లే మార్గంలో ఉన్న పెద్ద వాగుపై సర్పంచ్ ఆధ్వర్యంలో తాత్కాలిక వంతెన నిర్మాణం చేపట్టారు. వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహించినప్పుడు ఇరు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతూ వచ్చారు. తాజాగా వంతెన నిర్మాణంతో ఆ ఇబ్బందులు తొలగనున్నాయి. దీంతో గ్రామస్తులందరూ హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తుమ్మగూడ గ్రామ సర్పంచ్ కురం భీంరావ్ పటేల్, ఉప సర్పంచ్ ఆత్రం భారిక్ రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు.

కవితపై వ్యాఖ్యలు సరికావు

ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలను ఖండించిన తెలంగాణ రక్షణ సేన

వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి: జిల్లా అధ్యక్షుడు వినోద్ చారి



ఆసిఫాబాద్, నవంబర్ 15 ప్రజాజ్యోతి తెలంగాణ రక్షణ సేన అధినేత కవితపై బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు కిరిమిళ్ల వినోద్ చారి, సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సబిత తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాజకీయాల్లో విధానపరమైన విమర్శలకు అవకాశం ఉన్నప్పటికీ వ్యక్తిగత దూషణలకు పాల్పడటం తగదని హితవు పలికారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న తమ పార్టీపై అనవసర వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విమర్శలు హుందాగా, బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత విమర్శలకు స్వస్తి పలకాలని కోరారు. తమ పార్టీపై నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మనోహర్, కిషన్‌రావు, పెందూరు దర్శు, తిరుపతి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకుంటే వెంటనే పెన్షన్

అర్హులైన వారికి ఆలస్యం లేకుండా చేయూత పింఛన్లు మంజూరు



కేరమేరినవంబర్ 15 ప్రజా జ్యోతి భర్తను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని కరంజీవాడ గ్రామ సర్పంచ్ రాథోడ్ బల్వంత్ నాయక్ తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే వెంటనే చేయూత పింఛన్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. మండలం లోని కరంజీవాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భర్తను కోల్పోయిన మహిళలతో పాటు గీత, చేనేత కార్మిక కుటుంబాల్లో భర్త మరణిస్తే ఆయా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. బాధిత కుటుంబాలకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో దరఖాస్తు చేసుకున్న వెంటనే పింఛన్లు మంజూరు చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. అర్హులైన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ విధిర ట్యాక్స్ కన్సల్టేషన్ కార్యాలయం ప్రారంభం

మార్కెట్ కమిటీ చైర్మన్ బో రంచు శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం





ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15,(ప్రజా జ్యోతి)పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ విధిర ట్యాక్స్ కన్సల్టేషన్ కార్యాలయం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమి టీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజ రై కార్యాల యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయ నిర్వాహకుడు ఉష్కమల్ల మల్లన్నకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడు తూ నేటికాలంలో వ్యాపారులు, సంస్థల నిర్వాహకులు, సామాన్య ప్రజలకు పన్నులకు సంబంధించిన సేవలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ట్యాక్స్ కన్సల్టేషన్ సేవలు అందుబాటులో ఉండటం వల్ల ప్రజలకు సమయం ఆదా కావడంతో పాటు అవసరమైన మార్గద ర్శకత్వం లభిస్తుందన్నారు నూతనంగా ప్రారంభించిన కార్యాలయం ద్వారా ప్రజల కు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు తోట శివన్న, నాయకులు అలీ మ్,కమరుద్దీన్ ,మహేందర్ యాదవ్, రాము, గంద్రత్ మల్లేష్, కొంపల్లి భగవండ్లు, నాగన్న తదితరులు పాల్గొ న్నారు.

చింతల్ బోరిలో ఘనంగా భగవాన్ బీర్సా ముండా జయంతి ఉత్సవాలు



సోనాల, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):గిరిజన వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బీర్సా ముండా 151వ జయంతి వేడుకలను చింతల్ బోరి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, యువకులు పెద్దఎత్తున పాల్గొని బీర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గైక్వాడ్ శ్రీరామ్ మాట్లాడుతూ.. అడవులను, గిరిజనుల హక్కులను కాపాడటానికి బ్రిటిష్ వారితో వీరోచితంగా పోరాడిన బీర్సా ముండా జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. గిరిజనుల అభ్యున్నతికి, వారి సంస్కృతి పరిరక్షణకు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. యువత ఆయన ఆశయాలను సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ యువత పాల్గొన్నారు

కాగజ్‌నగర్ లో స్థిరపడిన బీహార్, ఉత్తరప్రదేశ్,రాష్ట్రాల భారతీయుల భక్తిశ్రద్ధ ల చాట్ పూజలకు ఆహ్వానం మేరకు

బీహార్ రాజస్థానీ ఉత్తర ప్రదేశ్ మహిళ లతో కలిసి చాట్ పూజలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళ కార్యదర్శి బి. అధిత



నవంబర్15, సిర్పూర్-టి కాని ట్టెన్సీ కరస్పాం డెంట్ ప్రజాజ్యో తి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజక వర్గం లోని మినీ ఇండియాగా పిలువబడే సిర్పూర్ కాగజ్ నగర్ లో ఉత్తర ప్రదేశ్, బీహార్, రాజస్థానీ, ఉత్తర భారతీయుల ప్రత్యేక ఛట్ పూజల ఆహ్వానం అందుకున్న ఆల్ ఇండియా మహిళా కార్యదర్శి బి. అధిత ఉత్తరప్రదేశ్ బీహార్ భారతీయుల అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే చాట్ పూజల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.భక్తుల కోసం జేకే పేపర్ మిల్లు యాజమాన్యం ఎస్పీఎం నీటి కొలను వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. కుటుంబ క్షేమం కోసం భక్తులు 36 గంటల పాటు నిర్జల ఉపవాస దీక్ష చేపట్టి, సాయంత్రం అస్తమించే సూర్యుడికి, మరుసటి రోజు తెల్లవారుజామున ఉదయించే సూర్యుడికి అర్ఘ్యం సమర్పించారు. బీహార్ ప్రజల ఆహ్వానం మేరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళ కార్యదర్శి బి. ఆదిత హాజరై భక్తులకు ఛట్ పూజ శుభాకాంక్షలు తెలియజేశారు.

తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవితపై విమర్శలను ఖండించిన

తెలంగాణ రక్షణ సేన సిర్పూర్(టి)నియోజక వర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్య మేనకోడలు కావేటి సబితా మనోహర్

ప్రజాసమస్యలపై చర్చ కు సిద్ధమా? అని ప్రవీణ్ కుమార్‌కు సవాల్ విసిరారు:బి

తమ పార్టీ ఎవరికి బీఫామ్ కాదని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు:బిబి



నవంబర్15,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో తెలంగాణ రక్షణ సేన సిర్పూర్(టి) నియోజక వర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్య మేనకోడలు కావేటి సబితా, మనోహర్ తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవితపై,తమ పార్టీపై ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ చేసిన విమర్శలను ఖండించారు. ప్రజా సమస్యలపై చర్చకు సిద్ధమా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు సవాల్ విసిరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కావేటి సమ్మయ్య మేనకోడలు కావేటి సబిత మనోహర్ మాట్లాడుతూ.. తమ పార్టీ ఎవరికీ బీ-టీమ్ కాదని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు.తమ పార్టీని 'తెలంగాణ రేవంత్ సైన్యం'గా అభివర్ణించడా నికి ఆధారాలేమిటని ప్రవీణ్ కుమార్‌ను ప్రశ్నించారు. మల్లన్న సాగర్, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు, నిమ్స్ ఉద్యోగుల పీఎఫ్, జీపీఎఫ్ సమస్యలపై వ్యక్తిగత విమర్శలకు బదులుగా ఆధారాలతో చర్చించాలని అన్నారు.గతంలో బీఎస్పీ తరఫున సిర్పూర్(టి) నుంచి పోటీ చేసిన సమయంలో బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు చేసిన ప్రవీణ్ కుమార్, ప్రస్తుతం వారి పట్ల భిన్నమైన వైఖరి అవలంబించడానికి కారణమేంటని ప్రశ్నించారు.వెలుగుమట్ల, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల వంటి ప్రజా సమస్యలపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. కవితమ్మపై, తమ పార్టీపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు.

ఈనెల 17వ తేదీ మంగళవారం రోజున టోంకిని పాదయాత్ర నేపథ్యంలో సిర్పూర్ (టి) నుండి కౌటాల మార్గంలో వెళ్లే భారీ వాహనాల రాకపోకలు నిలిపివేత





భారీ వాహనాలు కాగజ్ నగర్ నుండి ఈస్గాం మీదుగా ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్లాలని సూచన

పాదయాత్ర సందర్భంగా భక్తులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్న సిర్పూర్(టి) ఎస్సై వెంకటేష్:

నవంబర్15,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని లక్ష్మంపూర్ గ్రామ పరిధిలోని టోంకినిలో, ఈ నెల 17వ తేదీ మంగళవారం రోజున టోంకిని పాదయాత్ర నేపథ్యంలో భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలో భాగంగా సిర్పూర్(టి) నుండి కౌటాల వెళ్లే ప్రధాన రహదారిపై భారీ వాహనాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు సిర్పూర్ (టి) ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. సిర్పూర్-టి నుంచి కౌటాల మార్గంలో వెళ్లే వెళ్లే భారీ వాహనాలు సిర్పూర్ (టి) నుంచి కౌటాల మార్గంలో వెళ్లకుండా,కాగజ్‌నగర్ నుంచి ఈస్గాం మీదుగా ప్రత్యామ్నాయమార్గంలో వెళ్లాలని ఎస్సై వెంకటేష్ వాహన దారులను సూచించారు.వాహనదారులు పోలీసుల సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని ఎస్ఐ వెంకటేష్ కోరారు. ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ.టోంకిని పాదయాత్ర సందర్భంగా భక్తులు ప్రజలు దొంగలతో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మహిళలు తమ ఆభరణాలను విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఎవరైనా వ్యక్తులు అనుమానంగా సంచరిస్తున్నట్లయితే పోలీస్ కంట్రోల్ రూమ్‌కు తెలియపరచాలని తెలిపారు. ఎవరైనా అనుమాదాస్పద బ్యాగులు వదిలి వెళ్ళినట్లయితే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. ఎవరైనా తప్పిపోయినట్లయితే పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం అందజేయాలని సూచించారు. అకతాయులు యుటీజింగ్ చేసినట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. భక్తులు క్యూ పద్ధతిని పాటించి తొక్కిసిలాట జరగ కుండా సహకరించాలని అన్నారు. అపరిచితులకు ఎలాంటి వస్తువులు గించవద్దని వారిచే వస్తువులు తీసుకోకూడదని ఎస్ఐ వెంకటేష్ సూచించారు. వాహనాలను వారికి కేటాయించే స్థలంలోనే పార్కింగ్ చేయాలని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సహకరించాలని అన్నారు. పై నియమాలను పాటించి ఆ పాదయాత్ర విజయ వంతం చేయుటకు సహకరించాలని భక్తులకు ప్రజలకు ఎస్ఐ వెంకటేష్ విజ్ఞప్తి చేశారు.

దండారీ సంబరాల రాష్ట్ర ప్రభుత్వ చెక్కును అందజేసిన ఎంపీ గోడం నగేష్



సోనాల, నవంబర్ 15 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ఆది వాసీల సంప్రదాయ పండుగ అయిన గుసాడి-దండారి సంబరాలు అత్యంత వైభవంగా ముగిసాయి. ఈ సంవత్సరం సోనాల మండలంలోని పార్డి (కె) దండారి ఉత్సవాల 15000 చెక్కును ఎంపీ గోడం నగేష్ చేతుల మీదుగా ఐటీడీఏ మాజీ డైరెక్టర్ మేస్రం భూమన్న అందుకున్నారు.

హైదరాబాద్‌లో జరుగుతు న్నది 'భారత్ సమ్మిట్' కాదు పక్కా 'యాంటీ-భారత్'కుట్ర

రాష్ట్రానికి పైసలు లేవన్న సీ ఎం రేవంత్ రెడ్డి

రాహుల్ గాంధీ పీఆర్ స్టం ట్ కోసం రూ. 1000 కోట్ల ప్ర జాధనాన్ని ఎలా తగలబెడు తున్నారు ?

జార్జ్ సోరోస్ అజెండాను మోస్తున్న కాంగ్రెస్

'ప్రోగ్రెసివ్ అలయన్స్' బం దారం పై గాంధీ కుటుంబం దేశానికి సమాధానం చెప్పాలి

ప్రజా సమస్యలను గాలికొది, విచ్ఛిన్నకర శక్తులకు ఎర్ర తివాచీ పరుస్తున్న రేవంత్ సర్కార్

బీజేపీ జిల్లా ప్రధాన కార్యద ర్శి కోవ విజయ్ కుమార్ తీ వ్ర ఆగ్రహం

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15,(ప్రజా జ్యోతి) హైదరాబాద్ వేదికగా కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న 'భారత్ సమ్మిట్'పై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా ప్రధాన కార్యదర్శి కోవ విజయ్ కుమార్ నిప్పులు చెరిగారు. ఈ సదస్సు రాష్ట్రానికి పెట్టు బడులు తీసుకురావడాని కో, యువతకు ఉపాధి కల్పించడానికో నిర్వహిస్తునది కాదని, దేశంలో అరాచ కం సృష్టించి అస్థిరత పాదు కొల్పేందుకు పన్నిన పక్కా 'యాంటీ-భారత్' కుట్ర అని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా కోవ విజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ కాం గ్రెస్ ప్రభుత్వ దివాళాకోరుత నాన్ని, ద్వంద్వ నీతిని ఎండ గట్టారు: "రాష్ట్ర ఖజానా ఖా ళీ అయింది, బడ్జెట్ లేదు.. ఢిల్లీకి వెళ్తే చెప్పులు ఎత్తుకు పోయే దొంగల్లా చూస్తున్నారు" అంటూ నిన్నటి దాకా బీదల జపం చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఇప్పు డు 'భారత్ సమ్మిట్' పేరిట రూ. 1000 కోట్ల ప్రజాధనా న్ని మంచినీళ్లలా ఖర్చు చేయడానికి పైసలు ఎక్కడి నుంచి వచ్చాయి? ప్రజల సొమ్మును ఇలా దోచి పెట్టడం కేవలం రాహుల్ గాంధీ మెప్పు కోసమే కదా తెలంగాణ ప్రజల కష్టార్జితాన్ని గాంధీ కుటుం బంసేవలో తగలబెట్టడం సిగ్గు చేటు. భారతదేశ ఆర్థిక, సామాజిక వ్యవస్థలను దెబ్బతీయాలని నిత్యం కుట్రలు పన్నే జార్జ్ సోరోస్ లాంటి విదేశీ విచ్ఛిన్నకర శక్తుల కనుసన్నల్లోనే ఈ సదస్సు నడు స్తోంది. దేశ వ్యతిరేక శక్తుల మద్దతుతో కేవలం రాహుల్ గాంధీని అంతర్జాతీయ స్థాయిలో ప్రమోట్ చేసుకోవడా నికి, ఆయన రాజకీయ ఉని కిని కాపాడుకోవడానికి మాత్రమే ఈ వేదికను వాడుకుం టున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను, హామీలను అమలు చేయడానికి చేతులు రాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధిష్టానం వద్ద మార్కులు కొట్టేసేందుకు వేల కోట్ల ప్రజాధనాన్ని ఇలాంటి దే శ వ్యతిరేక సదస్సులకు దుర్వినియోగం చేస్తున్నారు. రాష్ట్రంలో రైతులు, నిరుద్యో గులు అల్లాడుతుంటే, విచ్ఛి న్న కరశక్తులకు రాష్ట్ర ప్రభు త్వం వత్తాసు పలుకుతూ రాచమర్యాదలు చేయడాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది. అసలు ఈ 'ప్రోగ్రెసివ్ అలయన్స్' ముసుగులో ఉన్నది ఎవరు? భారత సార్వభౌమత్వాన్ని ప్రశ్నించే విదేశీ శక్తులతో, ఆఅలయన్స్‌తో గాంధీ కుటుంబానికి ఉన్న రహస్య సంబంధాలేమిటో దేశ ప్రజలకు తక్షణమే సమాధా నం చెప్పాలని డిమాండ్ చేశారు తెలంగాణ గడ్డను దేశ వ్యతిరేక శక్తుల రాజకీయ ప్రయోగశాలగా మార్చాలని చూస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ప్రజా ధనాన్ని లూటీ చేస్తున్న కాం గ్రెస్ పార్టీ కుట్రలను గడపగ డపకూ తీసుకెళ్లి ఎండగడ తామని కోవ విజయ్ కుమార్ హెచ్చరించారు.

ముత్యాలమ్మ దేవత నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన....

మహోత్సవాలకు ఎమ్మెల్యే ఎలేటి మహేశ్వర్ రెడ్డి వారికి ఆహ్వానం.

ఆదిలాబాద్ :- నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం యాకర్‌పల్లి గ్రామంలో నవంబర్ 27 నుండి 29 వరకు జరగనున్న శ్రీ ముత్యాలమ్మ దేవత నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మరియు ప్రారంభోత్సవ మహోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఎలేటి మహేశ్వర్ రెడ్డి గారిని గ్రామస్తులు సాదరంగా ఆహ్వానించారు.ఆదివారం నాడు ఎమ్మెల్యే గారిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాల్వ నరేష్, ఉపసర్పంచ్ శ్రీకాంత్, మేకల చంద్రశేఖర్, మేకల నవీన్‌తో పాటు పలువురు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

గౌతమ్ నగర్‌లో ఉచిత వైద్య శిబిరం...

కూకట్పల్లి : కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ గౌతమ్ నగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి బీజేపీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాలానగర్, చింతల్‌లోని ఆర్.ఎన్.సి. హాస్పిటల్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సి. రమేష్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంచి మహేందర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన వైద్య సేవలను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ సి. రమేష్‌తో పాటు సొసైటీ ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రఘు బట్టా రాధేశ్యామ్, సొసైటీ అధ్యక్షులు భరత్, జనరల్ సెక్రటరీ సంతోష్, ఉపాధ్యక్షులు ఆకాష్, జాయింట్ సెక్రటరీ సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీల్లో చిన్నారుల ప్రతిభ...

చిల్డ్రన్స్ డే సందర్భంగా టోర్నమెంట్ విజేతలు...

కూకట్పల్లి : చిల్డ్రన్స్ డే సందర్భంగా హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ఎల్‌వీ ప్రో బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో చిన్నారులు ప్రతిభ కనబరిచారు. అండర్-11, అండర్-9 విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో క్రీడాకారిణులు ఉత్సాహంగా పాల్గొని విజయాల కోసం పోటీపడ్డారు.

అండర్-11 సింగిల్స్ విభాగంలో లాసిని విజేతగా నిలిచింది. డబుల్స్ విభాగంలో లాసిని, ఫాతిమా జోడీ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, మేధస్వి, ఆద్య జోడీ రన్నరప్‌గా నిలిచింది. అదేవిధంగా అండర్-9 డబుల్స్ విభాగంలో జెస్సికా, తోషిత జోడీ విజేతలుగా నిలవగా, అన్నిని, జస్విత జోడీ ద్వితీయ స్థానాన్ని సాధించింది. చిన్నారుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు, వారిలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు నిర్వహించిన ఈ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. విజేతలుగా నిలిచిన క్రీడాకారిణులను నిర్వాహకులు అభినందించారు.

కూకట్పల్లి పాత శివాలయంలో నేటి నుండి అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం ప్రారంభం...

కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు తనయుడు మాధవరం సందీప్ రావుల ఆధ్వర్యంలో 41 రోజులపాటు నిరంతరం భిక్ష కార్యక్రమం...

కూకట్పల్లి : కూకట్పల్లిలోని పాత శివాలయంలో సోమవారం నుండి అయ్యప్ప స్వాములకు మధ్యాహ్న భిక్ష కార్యక్రమం ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాకులు తెలియజేశారు. కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆయన తనయుడు మాధవరం సందీప్ రావుల నేతృత్వంలో 41 రోజులపాటు నిరంతరం మధ్యాహ్నం భిక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కూకట్పల్లి పరిసర ప్రాంతాలకు చెందిన అయ్యప్ప స్వాములు స్థానికంగా ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమంలో పాల్గొని స్వీకరించాలని వారు తెలియజేశారు.

దుర్గానగర్ ఇంటి దొంగతనం కేసులో మరో నిందితుడు అ రెస్ట్

ఇంటికి తాళం వేసి బయట కు వెళ్లిన సమయంలో చోరీ

బీరువా తాళం పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాల అపహరణ

రూ.3.55 లక్షల విలువైన ఆభరణాల చోరీ కేసులో నిం దితుడి అరెస్ట్

నిందితుడి వద్ద ఇనుప రాడ్ స్వాధీనం మావల ఇన్స్పెక్టర్ బీడీ ప్రే మ్ కుమార్

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 15,(ప్రజా జ్యోతి) మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గానగర్‌లో జరిగిన ఇంటి దొంగతనం కేసులో మరో నిందితుడిని అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్న ట్లు మావల ఎస్‌హెచ్ఓ బి. డి. ప్రేమ్ కుమార్ తెలిపారు.2025 మే 8వ తేదీన దుర్గా నగర్‌కు చెందిన టెక్కుల శ్రీ నివాస్ తన వ్యక్తిగత పనుల నిమిత్తం బయటకు వెళ్లగా, ఆయన కుమారుడు తన కుమార్తెను బీఈడీ కళాశాలలో దింపి భార్యతో కలిసి లేడీస్ ఎంపోరియం దుకాణానికి వెళ్లారు. ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి వెళ్లిన కుటుంబ సభ్య లు సాయంత్రం 4:30 గంట లకు తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. వెంటనే శ్రీనివాస్‌కు సమాచారం అందించగా, ఆయన ఇంటికి వచ్చి పరిశీలించారు. ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉండటంతో పాటు బెడ్‌రూమ్‌లోని బీరువా తాళం కూడా పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. బీరువాలో దొంగలించిన మొత్తం ఆభరణాల విలువ రూ.3,55, 000గా బాధితుడు పేర్కొ న్నారు.ఈ ఘటనపై బాధి తుడి ఫిర్యాదు మేరకు మా వల పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 198/2025 331(3), 305 దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ఈ కేసులో సంబంధం ఉన్న నిందితులను గుర్తించి చర్యలు చేపట్టారు.ఈ కేసులో తాజ ాగా రన్మల్లె గజా నంద్ ఏ కరణ్ (22), కిషన్,ను 15.11.2026 తే దీన ఉదయం 11:00 గంటలకు అరెస్ట్ చేసి ప్రస్తుతం అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి వద్ద నుంచిసు మారు 18 ఎంఎం మందం, 20 అంగుళాల పొడవు గల ఇనుప రాడ్‌ను స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టు అయిన నిందితుడి వివరాలు

రన్మల్లె గజానంద్ ఏ కరణ్ (22), కిషన్, ఇంటి నం బర్ 2-522, దుర్గానగర్, మావల మండలం, ఆదిలాబాద్.ఈ కేసులో ఇతర నిందితులపై ఇప్పటికే చర్యలు తీసుకోగా, మరో నిందితుడు అమ్ము పరారీలో ఉన్నాడు. పరారీలో ఉన్న నిందితుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపడుతు న్నారు.ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఇంటి భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మావల ఎస్ హెచ్ఓ బి.డి. ప్రేమ్‌కు మార్ సూచించారు. అను మానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెం టనే పోలీసులకు సమాచా రం అందించాలని కోరారు.

సంకేపల్లిలో మాజీ సర్పంచ్ ఇందిరా లక్ష్మణ్ ఆధ్వర్యంలో

వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ...

ముఖ్య అతిథిగా హాజరైన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య...

అయ్యప్ప నామాలతో మారుమోగిన సంకేపల్లి...

శంకర్ పల్లి: నవంబర్ 15(స్వచ్ఛ తెలంగాణ) స్వామియే శరణం అయ్యప్ప అనే భక్తి నినాదాలతో సంకేపల్లి గ్రామం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. సంకేపల్లి మాజీ సర్పంచ్ ఇందిరా లక్ష్మణ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది.

ఈ మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆయనకు గ్రామస్తులు, అయ్యప్ప భక్తులు ఘన స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కృపతో చేవెళ్ల నియోజకవర్గం ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను. సంకేపల్లి గ్రామంలో ఇంత వైభవంగా పడిపూజ నిర్వహించిన మాజీ సర్పంచ్ ఇందిరా లక్ష్మణ్ అభినందనలు. భక్తులందరూ నియమ నిష్ఠలతో దీక్షను పూర్తి చేసి, శబరిమల యాత్రకు వెళ్లి స్వామివారి దర్శనం చేసుకుని



క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

ఈ పడిపూజలో భాగంగా 18 మెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పూలతో, దీపాలతో అలంకరించారు.

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఇందిరా లక్ష్మణ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో మన గ్రామం, సుభిక్షంగా ఉండాలని ఈ పడిపూజ నిర్వహించాము. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య భక్తులందరికీ, గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భక్తులందరికీ అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. వందలాది మంది భక్తులు, గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల భక్తులు ఈ మహా పడిపూజలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి ఏఎంసీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, గోపులారం మాజీ సర్పంచ్ శ్రీనివాస్, శంకర్ పల్లి పిఎసిఎస్ చైర్మన్ బొల్లారం వెంకటరెడ్డి, మోకిల సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్, గొంగుపల్లి రాఘవేందర్, మోకిలా పిఎసిఎస్ చైర్మన్ గౌంద్ర సత్యం, సంకేపల్లి మాజీ సర్పంచ్ ఎంకేపల్లి ఇందిరా లక్ష్మణ్ అయ్యప్ప స్వామి భక్త బృందం సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.